Reg. No. 1118. విడిపత్రిక అణ్ణార.

ఆంధ్రపత్రిక

315966

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS FRIDAY, 12-5-1944 No 36

అఖిలభారతముస్లిం మజ్లీసంఘస్థాపన

జాతీయస్వాతంత్ర్యమే ఆశయం: ముస్లిం జాతీయవాదుల కృషి

న్యూఢిల్లీ, మే 10:

ఇక్కడ సమావేశమైన ముస్లిం జాతీయవాదులు ఈ క్రింది తీర్మానాలు చేశారు: "ప్రస్తుత రాజకీయ పరిస్థితి కారణంగా ముస్లిమ్ జాతీయవాదులు స్వీయధ్యేయాన్ని అఖిలించి అఖిలభారత ముస్లిం మజ్లిస్ సంఘాన్ని పునర్నిర్మాణం కావాలి. ఈపద్ధతిలో చేసినతీర్మానాలను ఆచరణలో పెట్టడానికి ఈ సంఘాన్ని ఏర్పాటుచేసు కురావడం అవసరం. ఈ సంఘకార్యాలయం ఢిల్లీలో వుంటుంది. దీని శాఖలు దేశమంతటా వుంటవి. సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యసాధనకు ఈ సంఘం ముస్లిములను దారి చూపిస్తుంది, దేశక్షేమాన్ని అభిలషించి హిందూ-ముస్లిం ఏకీభావానికి కృషిచేస్తుంది. అందుచేత భారతదేశంలో వున్న ముస్లిము లందరూ ఈ సంఘంలో చేరడం అవసరమని సభికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎ. ఎం. భ్వాజాగారు మజ్లిస్ సంఘానికి అధ్యక్షుడుగా వుండడానికి అంగీకరించారు. తాత్కాలిక కేంద్రకార్యవర్గాన్ని నామినేట్ చేయడానికి వీరికి అధికారం ఇవ్వబడింది. డాక్టర్ శకుంతలా అన్సారీ గారిని ఢిల్లీ కార్యాలయంలో పనిచేయడానికి నియమించడమైనది. కె. బి మహమ్మద్ జాన్ ఎం. ఎల్. సి. గారిని ఒక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. భ్వాజాగారు, మజ్లిస్ సంఘసభ్యులు కొందరు త్వరలో వివిధరాష్ట్రాలలో పర్యటనం చేస్తారని తెలుస్తున్నది.

సర్ సప్రూకు గాంధీజీ జవాబు

పూనా, మే 11:—గాంధీజీ ఆరోగ్యం గురించి సర్ సప్రూగారిచ్చిన తంతికి మహాత్ముడీ విధంగా జవాబిచ్చారు. "త్వరగా ఆరోగ్యాన్ని పొందడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. నిశ్చయం భగవదధీనం. మీరు సుఖంగా వున్నారనుకుంటాను."

'ముస్లిం జాతీయవాదులు లీగ్‌లోనే వుండడం మంచిది'

డా॥ లతీఫ్ హితబోధ

న్యూఢిల్లీ, మే 10:

డాక్టర్ వయ్యాక్ అబ్దుల్ లతీఫ్‌గారు ప్రత్యేక ఆహ్వానంపై ముస్లిం జాతీయవాదుల సమావేశానికి హాజరైనారు. ముస్లిం జాతీయవాదులకు ఒక ప్రత్యేక విజ్ఞప్తిద్వారా డా॥ లతీఫ్‌గారు ఇలా తెలియజేస్తున్నారు. "మీతోపాటు ఇప్పటికి మీమధ్యలోనుండి కలసి వున్నాను. ప్రస్తుతం ముస్లింలీగ్ అనుసరిస్తున్న వైఖరివల్ల మీలో తీవ్రమైన అసంతృప్తి ప్రబలినట్లు కనిపిస్తున్నది. మీలో కొందరికి లీగ్‌తో కలసి పనిచేయాలని వున్నది. కాని, ప్రస్తుత లీగ్ నాయకత్వం మంచి వారికి అసహ్యభావం జనించింది. అంచేత కలసి పనిచేయడం వారికి అసంభవంగా కనిపిస్తున్నది. ఈ కారణంగా అఖిలభారతముస్లిం మజ్లిస్ సంఘాన్ని స్థాపించుకుంటున్నారు. నేను ఇందుకు అంగీకరించజాలను. ప్రత్యేకసంఘాన్ని స్థాపించుకోవడం ముస్లిముల క్షేమానికే ఆత్మనిరాకరణగా పరిణమిస్తుందని హెచ్చరిక చేస్తున్నాను. ముస్లిలీగ్‌లోనే వుండి మరింత ముస్లింలీగు వైఖరిని మార్చడం అవసరం. ముస్లిలీగునే ఏకసంస్థగా బలపరచి, దేశరాజకీయప్రతిష్టంభనను పరిష్కరించడం మంచిది. నా మిత్రులు నా సలహాను పాటిస్తారని ఆశిస్తున్నాను."

లండను, మే 10:

4000 కు పైగా మిత్ర విమానాలు ఇంగ్లీషు ఘనకీర్తి పైగాపోయి శత్రుస్థానాలపై దాడులు జరిపినవి. ఫ్రాన్సు, బెల్జియం, హాలెండు, లక్జెంబర్గులోని శత్రు లక్ష్యాలపై దాడులు జరపబడినవి.

జుహూలో గాంధీజీ ప్రత్యేక కుటీరంలో ఏర్పాట్లు

సరోజినీదేవి కూడా మహాత్మునితో వుంటుంది

పన్నెండేళ్ల బాలుడు గాంధీజీకి ఒక పండును ప్రసాదించినాడు

బొంబాయి, మే 11: గాంధీజీ, వారి అనుచర బృందం నేడు పూనా మెయిలులో బొంబాయివచ్చినారు. వారికి రైలుస్టేషన్ వద్ద చేరిన ప్రజాసముదాయము నుండి తప్పించుటకు గాను మరుంగావద్దనే రైలు నాపి, గాంధీజీ అక్కడ రైలు దిగెగి, బొంబయి మేయరు నగిన్‌దాస్ మాస్టర్, ఘూలాభాయి దేశాయ్, శాంతి కుమార్ మొరార్జీ, స్వామి ఆనంద్, దేవదాస్ గాంధి మున్నగువారు గాంధీజీకి స్వాగతమిచ్చిరి. బొంబయి మేయరు పౌరుల తరపున గాంధీజీని పురమున కాహ్వానించిరి.

గాంధీజీ పుల్లాసముగనే వున్నారు. ఒక రిద్దరు మిత్రుల యోగక్షేమము విచారించిరి తన సామాన్యేమైందని ప్రశ్నించగ, ఇట్లోరియా టర్మినస్‌కు వెళ్లిందనీ, అక్కడి నుంచి వస్తుందనీ చెప్పినారు. మతంగా వెవెల్ క్రాసింగ్ నుంచే కారులో గాంధీజీని జుహూకు తీసుకొనివెళ్లిరి. గాంధీజీ కారులో డాక్టర్ గిల్డర్, డాక్టరు సుశీలానాయరు, దేవదాస్ గాంధి, శాంతికుమారు మొరార్జీగార్లున్నారు ఘూలాభాయ్ దేశాయ్, నగిన్‌దాస్ మాస్టరు ప్రభృతులు తమ కారుల్లో గాంధీజీ కారును అనుసరించి జుహూకు వెళ్లిరి.

ఇదివరకలో 1924 లో అపెండిసైటిస్ వ్యాధికి శస్త్రచికిత్స పొందిన తరువాత గాంధీజీ జుహూలో కొంతకాలముండిరి. తిరిగి 1937 లో 1½ మాసము బిర్లాభవనమున వుండిరి.

శాంతికుమార్ మొరార్జీ గారి ఎస్టేటులో ప్రత్యేకంగా నిర్మితమైన జహాంగీర్ పటేల్ గారి కుటీరములో గాంధీజీ నివసించుచున్నారు. ఈ ఎస్టేటును సుందర్‌బన్ అని పిలుస్తారు. ఈ ప్రాంతానికి గాంధిగ్రామ్ అనే పేరు చాలా కాలముగా వుంటూవచ్చింది. గాంధీజీ కుటీరములో విద్యుద్దీపములు, పంకాలు, లేడియోమున్నగునవి యన్నియు ఏర్పాటు చేయబడినవి. గాంధీజీ ప్రార్థనలు జరుపుటకు కూడా విశాలమగు మైదానములు గలవు. వుదయం, సాయంత్రం వాహ్యాళికి వెళ్లుటకు కూడా సముద్రతీరము అత్యంత అనుకూలముగ నున్నది. జనసమర్ద మేమియు లేదు.

గాంధీజీ కుటీరం పక్కగావున్న కుటీరములో శ్రీమతి సరోజినీ నాయుడుగారు వుంటారు.

జూహూ చేరగానే "ప్రయాణం సుఖప్రదంగా వుందా" అని ప్రశ్నింపగా 'ఆహా' అని సమాధానమిచ్చారు. పత్రికా విలేఖరుల కేమైనా చెప్పతారా అని అడిగితే మందహాసం చేసి "నేను ఇద్దరు డాక్టర్ల మధ్య వున్నాను" అని జవాబిచ్చారు.

బొంబాయికి ప్రయాణం

పూనా, మే 11:—గాంధీజీ, ఆయన అనుచరబృందం నేడుదయం పూనా మె

(2-వ పేజీ చూడుడు)

"మహాత్ముడు ప్రయాణ బడలికకు బాగా తట్టుకున్నాడు"

డాక్టర్ నాయర్, గిల్డర్ల ప్రకటన

బొంబాయి, మే 11;

మహాత్ముని ఆరోగ్య పరిస్థితిని గురించి డాక్టరు గిల్డర్, డాక్టర్ సుశీలా నాయర్ గారలు ఈక్రింది ప్రకటన చేస్తున్నారు.

"గాంధీజీ ప్రయాణానికి వాగానే తట్టుకోగలిగాడు. మొత్తంమీద ఆయనకో కొంతబడలిక కనిపిస్తున్నది. ఇది సహజమే. మహాత్ముడు పునరారోగ్యాన్ని పొందడానికి సంపూర్ణ విశ్రాంతి అత్యవసరమని మరొకసారి చెప్పవలసి వస్తున్నది. అందుచేత, మహాత్ముని ఆరోగ్యాన్ని హృదయపూర్వకంగా అభిలషించేవాడు, ప్రస్తుతం ఆయనను చూడడం విరమించుకుంటారని ఆశిస్తున్నాము. అసలే వీరసంగా వున్నాడు, కాబట్టి కూడ్లాడినప్పటికీ, ఎవరైనా మాట్లాడుతుంటే విన్నప్పటికీ మహాత్ముడు చాలా అలసిపోతున్నాడు. అందువల్ల కొంతకాలంపాటు మహాత్మునికి ఎవరూ విజ్ఞాన్నదమైన అంశాలనుగురించిగాని, ఆ అంశాలపట్ల మీ సలహా ఏమిటనిగాని లేఖలుప్రాసి బాధ పెట్టవద్దని కూడా కోరడమవుతున్నది."

ఆగాఖాన్ భవనము గాంధిజీ కోరిక

కస్తూరిబా, మహాదేవల సమాధులు ప్రజల కందుబాటులో వుండాలి

పూనా, మే 10:—మహాదేవ్‌దేశాయి, కస్తూరిబాయి గాంధిల దహనసంస్కారం జరిగిన ప్రదేశమును కొనివేయు గాంధిగారి తలంచినట్లు తెలియుచున్నది. ఈ విషయమై అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నవని కూడ వినికిడి. మొత్తం ఆగాఖాన్ భవనాన్ని కొనేసి జాతీయస్మారకచిహ్నంగా దేశానికి అర్పిస్తే చేసుకొందుకు ఉద్యమించిరని కూడా తెలుస్తూ వుంది. కస్తూరిబా, మహాదేవల సమాధులు ప్రజల కందుబాటులో ఉండాలని గాంధిజీ అభిమతం.

"ఇట్టి యేగిరిపోయింది పంజరం వెళ్లిగా వున్నది." అని ఇటీవల ఆగాఖాన్ భవనాన్ని చూచివచ్చిన ఒక ప్రముఖుడు యునైటెడ్ ప్రెస్ విలేఖరికి చెప్పినాడు. 1942 ఆగస్టు 9 వ తేదీన ఏర్పాటు చేయబడిన నిర్బంధవాసం నేడు గుర్తులమున్నది. భవన ప్రాకారం చుట్టూ నిర్మింపబడిన 12 అడుగుల ఎత్తున గలముళ్ల తీగకంచ ఇంకాతీసివేయబడలేదు.

భవన క్రింది భాగాలలో గాంధిజీ నివాసమును స్మరణకు చిహ్నం చిన్న చిహ్నము నింకనూ గలవు. గాంధిజీ ఇదివరకుండిన గది గోడమీద అనేక పెన్సిలు గుర్తులున్నవి. తనతో బాటచలయుండిన వారందరి ఎత్తులను ఈగుర్తులు తెల్పుచున్నవట. మొదటిగుర్తు మీరాబెన్ కన్యఎత్తునూ, రెండవగుర్తు గాంధిజీ ఎత్తునూ, ఆఖరిగుర్తు కస్తూరిబా గాంధి ఎత్తునూ సూచిస్తున్నవట. అక్కడ వుండిన వారందరిలో కస్తూరిబా గాంధియే పొట్టిదట.

బాల్కన్ రంగంలో రష్యన్ల విజృంభణ?

మాస్కో, మే 10:

'సెబాస్టాపోల్ బాదరై ఎగిసి బ్రెస్ట్ నగరంలో ప్రవేశిస్తాయి' అని ఒక సోవియట్ వ్యాఖ్యాత ప్రకటించాడు. సెబాస్టాపోల్ పతనం రుమేనియనులను నుండి జబ్బులనిపించి వుండవలెననీ, రుమేనియా చేసిన ద్రోహానికి త్వరలో ప్రతీకార ఫలితం అనుభవిస్తుందనీ 'ప్రావ్‌డా' వ్యాఖ్య. ఇక బాల్కన్ రంగంలో సోవియట్ బలగములు పెద్దఎత్తున జాతీయదానికి మార్గం ఏర్పడిందని రాయిటర్ ప్రత్యేక విలేఖరి గ్రహిస్తున్నాడు. తూర్పునుంచీ పడమటినుంచీ నాజీ యూరోపువీద మిత్రరాజ్యబలములు విరుచుకు పడేటందుకు ఇక ఉద్యమించ వచ్చునని ఆతడి ఊహ.

రష్యా దక్షిణరంగంలో కొన్ని కాగితాలు రష్యనుదళములకు చిక్కినవి. రష్యాలో ఏవిధంగా రుమేనియన్ సైనికులు దోచుకు రావలసిందీ, ఆ కాగితాలలో రుమేనియామంత్రి మండలి వివరించి వున్నదని సోవియట్ ప్రచారక సంస్థ ప్రకటించింది.

సెబాస్టాపోల్ ఖాళీచేసి, క్రైమియా కొనలోకి తమ బలములు చేరినవని జర్మనులు ప్రకటించారు.

సోవియట్ రష్యాసైన్యాధిపతి వాసిలెవ్‌స్కీకి 'బ్రిటిషుసామ్రాజ్య గౌరవ' బిరుదాన్ని ఇంగ్లండు రాజజార్జి ప్రసాదించాడు. రష్యాపక్షాన మొలొటోవ్ ఈ బిరుదప్రసాదాన్ని స్వీకరించాడు.

గాంధిజీ కోలుకోవాలంటే ఎవ్వరు వారిని దర్శింపరాదు

ఆగంతుకులకు డాక్టర్ మెహతాగారి సలహా

పూనా, మే 11:—21 మాసాల తరువాత గాంధిజీని తిరిగి గత 30 గంటల పర్యంతం పరిశీలింప అవకాశము కలిగింది ఆ ముందహాసం, ఆ ఉత్సాహం ఉన్నప్పటికీ, ఇటీవల కలిగిన జబ్బుచే ఆయన ఆరోగ్యం బాగా దెబ్బతిన్నది. వృద్ధాప్యంలో కూడా జబ్బునుండి కోలుకొను విషయంలో గాంధిజీ ఇదివరకు అద్భుతశక్తి కనుపరచి యుండుటచేత ప్రస్తుతపు అనారోగ్యస్థితినుండికూడా అతికాలంలోనే కోలుకోగలరను అభిప్రాయం సర్వవ్యాప్తమైంది. ఈ సందర్భంలో గత సంవత్సరం 21 రోజులప్రాయోపవేశానంతరం గాంధిజీ ఆరోగ్యంలో కలిగిన అభివృద్ధి తార్కాణముగా తరచు పేర్కొనబడుచున్నది. అప్పటిపరిస్థితులు వేరు. ఆయన అనారోగ్యానికి ఆనాడు కారణభూతమైంది ఏవ్యాధి గారు. కేవలము నిరాహారమే. అంచేత తిరిగి ఆహారాన్ని పుచ్చుకోవడం ప్రారంభించగానే శీఘ్రకాలంలోనే మామూలు ఆరోగ్యాన్ని పొందకలిగినారు.

పరిస్థితులు వేరు

"ఈనాడు పరిస్థితులు వేరు. గాంధిజీ తీవ్రమైన మలేరియావ్యాధికి గురియైనాడు. తత్ఫలితంగనిస్సారమైనారు. చాలబలహీనం గావున్నారు. మూత్రపిండములస్థితి కూడ ఆశించే సంతృప్తికరంగా లేదు గడచిన మూడు వారాలుగా మలేరియా లేకున్నా బలహీనస్థితి అలాగేవున్నది హృదయకండరములలో శక్తి ఉడిగింది. మాటస్వరం చాలా క్షీణించి వున్నది. త్వరగా అలసిపోతున్నారు. కొంచెంసేపు వాయు మార్గాలిచ్చినా, లేక ఎవరన్నా మాట్లాడుతూ వుంటే విన్నా ఊపిరికే అలసట కలగుచున్నది. మానసికకేంద్రీకరణంలోనూ కొంతలోపం వున్నది. మానసికకృషికి అవధర మగు శక్తి కలగాలంటే పెద్దప్రయత్నం అత్యవసరం. భౌతికబలంమీదా, మానసికశక్తిమీదా, ఎక్కువ ప్రయోగ కలుగకుండా వుండేలా పరిసరములు నేర్పాటుచేయుట ద్వారానే దీన్ని సాధించగలము. డాక్టరులు అవసరమని భావించినంతకాలం ఇంటర్వ్యూలను, సమాలోచనలను పూర్తిగా ఆపుచేయవలయును. గడచిన సంఘటనలను గురించిగాని, వర్తమానసమస్యలను గురించి గాని వారికి తెలియజేయవలసిన అవసరత వుండరాదు. ఈ నిబంధనలు సరిగా అమలు జరుగుట గాంధిజీపైనా, మరి అధికసంఖ్యాకులను అనుయాయులు, మిత్రులు మున్నగు వారిపైనా ఆధారపడి యున్నది. ఆయనయెడల గౌరవముగల వారు ముఖ్యంగా చేయవలసిన దేమంటే తమ సమస్యలతో గాంధిజీని బాధించరాదు. ఆయనను పరామర్శ చేదామని పనుగొన్నారు రాకూడదు.

"అనేకసార్లు నేనొక విషయం గమనించినాను. పనివున్నా, పరే లేకపోయినా సరే, పిన్నా పెద్దా, కేవలం గాంధిజీ కాంతిలో ప్రకాశింతామనే అభిలాషతో, తండోపతండములుగ ఆయనచుట్టూ మూగుతారు. వీరి కోరిక, అభిలాష సుసాధ్యమైనదే. కాని ప్రస్తుతం ఇట్టిపద్ధతిని నివారింపవలసివున్నది.

"శీఘ్ర ఆరోగ్యాన్ని పొందుటలో తన విధులను గురించి గాంధిజీకికూడా నేను చెప్పివున్నాను. గాంధిజీ ఆరోగ్యంగూర్చి ఆందోళనకరమను ప్రకటన చేయుటనా వుద్దేశ్యం కాదు. కోలుకోగలశక్తి గాంధిజీకి వున్నది కాని ఆశక్తిని జాగ్రత్తగ పోషింపవలసిన భారం ఇకరులపై వుంది. రాబోవు వారాల్లో ఈ శక్తి తగ్గట్టుగా, అవసరమైనట్టుగా నిలువచేయబడిన గాంధిజీ త్వరలోనే పూర్ణారోగ్యాన్ని పొంది వెనుకటి బలాన్ని బడయగలడు. అందు కవసరమగు పూర్తి విశ్రాంతిని వారి కివ్వకలిగిన బాధ్యత, భారం వారిమిత్రుల మీద, అనుచరులమీదా వున్నది."

టెంగ్‌ఫంగ్ పట్టుపతనం

చైనాలో జపాన్ సేనల విజయం

చుంకింగ్, మే 9:

చెంగ్‌చోకు 80 మైళ్లు పశ్చిమంగా వున్న టెంగ్‌ఫంగ్ అనే రహదారి పట్టణాన్ని జపానువారు పట్టుకున్నారని ఈ రాత్రి తెలుపబడిన చైనాప్రకటన తెలియజేస్తున్నది. లుంఘాయ్ రైలుమార్గంపై వున్న లాయాంగ్‌పైకి జపానుసేనలు కమ్ముకువస్తున్నవి. లుంఘాయ్ రైలుమార్గం చెంగ్‌చోకు 70 మైళ్లు పశ్చిమంగ వున్నది. పశ్చిమదిశగా ముందుకుపోతున్న ఒక శత్రుదళం ఇయాంగ్‌తోంది. ఈ ఇయాంగ్ పట్టణం లాయాంగకు 310 మైళ్లు దక్షిణంగా వున్నది.

ఆర్థర్ గ్రీన్‌వుడ్ రాజీనామా

బివాన్ సమస్యా ఫలితం

లండను, మే 10:

బివాన్‌పై డిసిప్లినరీ చర్య ప్రతిపాదిన పార్లమెంటరీ లేబర్‌పార్టీలో తీసివేయబడిన చివరకు రాజీ గుదిరింది. దరిమిలాన ఆర్థర్ గ్రీన్‌వుడ్ పార్టీ అధ్యక్షుతకు రాజీనామా ఇచ్చాడని తెలుస్తున్నది.

కోహిమా ప్రాంగణంలో భీషణ ప్రతిఘటన

ఇంఫాల్ రంగంలో మిత్రపురోగమనం

కలకత్తా, మే 10:—వర్షాకాలంలో కోహిమాకొండపై కూర్చొని మన రహదార్లదుంప తెంపుదామనే స్థిరసంకల్పంతో దెబ్బలుతింటున్నా శత్రువు మొండిశిఖండిలా భీకరంగా ప్రతిఘటించుటం, ఇంఫాల్ వుత్తరంగా దుర్గమప్రాంతాన కొద్దిగా మిత్రపురోగమనం, పాలెల్ ప్రాంతాన శత్రువిఫలదాడులూ, బిషణ్‌పూర్ రంగాన భీషణసంగ్రామం, ఇక్కడ శత్రుస్వాధీనంలోని ఒకగ్రామాన్ని మనవిమానాలు మంటల పాజేయటం, అరఖాన్ రంగాన ప్రశాంతపరిస్థితి-ఇవీ ఇవాళటి యుద్ధవిశేషాలు.

అ. ప్రె. యుద్ధ విలేఖరి మంకేకర్ కోహిమా రంగంనుంచి 7 వ తేదీన ఇల్లా వ్రాస్తున్నాడు: ఇవాళ వుదయం గూడా వర్షపుగాలి కొడుతూనే వుంది. ఆకాశమంతా మేఘాలు దట్టంగా అలముకొన్నయి. కొంతసేపు వాన తుంపరలు, కొంతసేపు కుంభవృష్టి రోజంతా ఈ విధంగా వుంది. ఈ పరిస్థితుల్లో నా చిన్న కారు వేసుకొని మామూలుగా యుద్ధం చూద్దామని పొద్దున్నే కోహిమా కొండకు బయలుదేరాను. తెల్లని మేఘమాలికలు అంగుళాలెత్తుగ మీదకు వచ్చి పోతూ వచ్చినయి. కంటేరల క్రింద, తూములక్రింద వానినీరు గలగల ధ్వనులు చేస్తూ, సుళ్లు తిరుగుతూ రోడ్లకు తాకి ఎగిసిపడుతోంది. కారుదిగి జాగురుకుసేలు జాగ్రత్తగా అడుగులు వేసుకుంటూ బురదనీళ్లు తొక్కుకుంటూ ఎల్లాగో నా యథాస్థానానికి చేరాయి కూర్చున్నాను. ముందూ, వెనకా, చుట్టూ అన్నివైపులా గూడా మేఘాలుతప్పితే ఇంకో లోకమీ కనిపించటంలేదు. కోహీమా కొండకు ఎదురుగావున్న కొండమీదే నా స్థానం. టాంకు గుండ్రంగాని, విమానయుద్ధంగాని ఆట్టే లేనేలేదు.

క్రాంతిపీడికి, ఒక గంటలోకల్లా మా కొండకద్ద మేఘాలు విడిపోయినయి. శత్రువుపై మేం దబ్బతియ్యటానికి పెట్టుకున్న సుమహూర్తం సమీపించింది. 11½ అయింది. బాడికి ఆయుధపుట్టు జెయిలుకొండ. మనకు ఆయుధపుట్టు పేరుకొండ. నిజంగా అది మంత్రీరవ్వసింది మాత్రం ఆ పురు. 25 నిముషాలపాటు జెయిలుకొండపైకి బిరంగిగర్జం దొరిపించేశాం. ఒక్క పదినిముషాలు తెరపివిచ్చి, మళ్లీ బాంబు తెరలమాలుగ పన్నుబాంబుదళం, పదాతిదళం ముందుగుసేయ ముందుకి డినయి. అక్కడనుంచి ఉభయపక్షాల ఫిరంగులు, మరఫిరంగులు భోరుమనాలిపినయి. మూడు గంటలు ఒక్కవిధంగా అల్లా యుద్ధం జరగటం నాకంఠతో చూస్తూ కూచున్నాను. ఇంతలో అంధకారాత్ మయ్యాక్షట్టిగాని నేనాచోటనుంచి కదలేకాణ్ణా!



ఇంఫాల్ రంగంలో కొత్తగా నిర్మింపబడిన రహదారులకొరకు సంపం నదురం జరుగుతూవుంది. జపాన్ హస్తగతమైయున్న పర్వతశ్రేణిని పట్టుకోవానికి మిత్రబాంధవులు దాడి ప్రారంభించినవి.

నిజయోన్మాదంతో

కోహిమాలో అక్కడక్కడ శత్రువు పట్టు వీడిపోతుంది. అందుకని జిగీషులై విజయోన్మాదంతో, వట్లు తెలియకుండా

2 వ పేజీ చూడుడు

ఐర్లండ్‌లో గొడవ

డీవెలరా ప్రకటన

డబ్లిన్, మే 10:

దేశీయ రవాణా సమస్యపై చర్చలో కల్గిన ఓటమిని పురస్కరించుకుని, తిరిగి ఎన్నికలను జరపడానికి డీవెలరా నిర్ణయించడం అందరికీ ఆశ్చర్యం కలిగించింది "ఇది తగనిపని. డీవెలరా పార్లమెంటును మూసివేయమని అధ్యక్షుని కోరినపుడు, ఫిర్యాదిమిటర్‌తో కొలబడడానికి సాధ్యాసాధ్యత ఉన్నంతలో ఆయన ఆగ్రహం వుండినది." అని లేబర్‌పార్టీ నాయకుడు డాక్టర్ గ్రిగ్స్ వ్యాఖ్యానించగా డీవెలరా ఇలా సమాధానం చెప్పెను:

"ప్రజలే నిర్ణయకర్తలుగా యెంచి, మేము ప్రవర్తించడంలో, మా చర్య ప్రజాస్వామ్య సూత్రానికి ఎంతమాత్రం విరుద్ధంగాదు. నిజమే, ఇది కొంచెం క్లిష్టమైన సమయం. కాని మరి ప్రభుత్వాన్ని కూలించింది మేం కాదే?"

భారత స్వాతంత్ర్యం

ఆస్ట్రేలియా పత్రికాధిపతి ఆక్షేపణ

లండను, మే 9:

భారతదేశానికి స్వరాజ్యం సంప్రాప్తమైతే, దానివల్ల కొన్ని ప్రమాదాలున్నవని అంటూ ఒక ఆస్ట్రేలియా పత్రికాధిపతి సర్ కీత్ మర్డోక్ 'డెయిలీ మెయిల్'లో ఇలా వ్యాఖ్యానించాడు.

"ఇండియాకు డొమినియన్ ప్రతిపత్తి ఇస్తామని అన్నాము. ఆ తర్వాత మనలను ఆకలిపెట్టివేసి తన ఇష్టమొచ్చినట్లు ఆ దేశం సంచరిస్తుంది సంచరించనివ్వండి, దానికి మనం అభ్యంతరం చెప్పలేము.

"కాని ఇండియాస్థితిని గమనించండి. ఆర్థికంగా బలం తగ్గి వుంటుంది. ఆభివృద్ధికి అవకాశాలు అట్టే వుండవు. పైగా, ఆస్ట్రేలియా, అనిగా, యూరపు ఖండాలమధ్య, దక్షిణాఫ్రికా పార్శ్వభాగంలో మినిటరీ దృష్ట్యా సందేహాస్పదమైన పటుత్వంగలిగిన ప్రదేశం ఒకటి ఏర్పడుతుంది."

ఇటలీరంగంలో మిత్రసేనల పురోగమనం

లండను, మే 10:

ఇటలీయుద్ధ పరిస్థితిని గురించి రాయిటర్ ప్రత్యేక విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు: "అప్పినైన్ పర్వతాలమీద వున్న రక్షణ స్థానాలనుంచి జర్మనుసేనలు మటుమాయంగా తిరోగమనం సాగించినవి. ఈ కారణంవల్ల మిత్రసేనలు తమ శ్రేణులను 10 మైళ్ల వరకు ముందుకు తీసుకు పోగలిగినవి. కేస్సెల్ రింగుసేనలు ఆకస్మిక తిరోగమనంలో రక్షణకు విశేషంగా ఉపయోగపడే కొండప్రాంతాలను, గ్రామాలను వదలి వేసిపోయినవి. ఈ రక్షణ స్థానాలు ఉత్తర దక్షిణ దిశలుగా పోయే శత్రు సరఫరా మార్గంపై వున్నవి. జర్మను తిరోగమనం, మిత్రసేనల పురోగమనం శనివారం నాడు జరిగినప్పటికీ, వార్త ఈరోజు మాత్రమే బయటపెట్టబడింది. జర్మనుసేనలు ఎందుకు తిరోగమనం సాగించవలసి వచ్చిందో వివరంగా తెలియడం లేదు.

రోమ్‌లోని ఇటాలియన్ సేనాని హత్య

లండను, మే 10:

రోమ్‌లోని ఇటాలియను మిలిటరీ కమాండర్ జనరల్ రోలోను రివాల్వర్‌తో ఎవరో కాల్చిచంపారని రోమ్ రేడియో ప్రకటన.

A "PARKER" PEN FREE

"Rose Shine" is an excellent wonderful tonic for health Vigour and Vitality. If you are weak and run down to old age in 30, 40 put this great scientific invention to the test. It will make you a man of true spirit, healthy and full of driving force. Try today and enjoy and real pleasure of life. No price for youth and no youth for price. Price Rs. 3/8/- Postage free. Simply to popularise in all over India, a Parker Fountain Pen England made with 14 Ct. Gold Nib, will be given to first few purchasers of every town who will distribute our handbills in the town according to the fixed instructions which we send with the medicine in the V. P. Parcel. NOTE:- *Before taking delivery of medicine see the remark of "First purchaser" on the V. P. P. Parcel, so that you may be entitled to get the pen free.* Send order today for medicine 'Rose Shine' as tomorrow may be too late. Such chance comes rare in life. Write in English only, order to:— 6 (2-50)
The Manager, MANCHANDAY & CO., Ferozepore City (N. India).

WANTED

WANTED SECRETARY FOR the Amalapuram Co-operative Land Mortgage Bank Ltd., Amalapuram, East Godavary District. The applicant should possess:—

(1) Degree of B.A., B. Com., or B. Sc., of any of the universities in the Province.

(2) Must have successfully undergone training in any of the Co-operative Institutes, and should pass the Government Technical Examinations in Book-keeping, Banking, Co-operation and audit. Pay Rs. 60-3 annual 75/-. Applicants should send in their applications in their own Hand-writing, giving details of age, caste, previous experience, if any, to the undersigned before 31—5—44. Selected candidate will be on probation for one year, and will be confirmed on satisfaction.

(Sd.) P. SWAMY NAIDU,
President.

కావలెను

నిపుణులగు, టర్నర్లు, మోల్డర్లు, ఫిట్టర్లు, టింకరులు, కమ్మరులు మాకు వెంటనే కావలయును. దరఖాస్తులు స్వయముగా గాని టపాలులో గాని ది 15-5-44 తేదీలోగా యీ దిగువ అడ్రెసుకు పంపవలెను.

పి. గోవిందరాజు అండు సన్సు, ఇంజనీర్సు, గుంటూరు.

ఉచిత సలహా

పండిత ఐ. ఎస్. గోపన్

ఎల్లవిధములైన దీర్ఘవ్యాధులకు చికిత్సచేయుదురు.

గోపన్ కాయసిద్ధి మకరధ్వజము

బలము, ధాతుపుష్టి సజీవత్వమునకు వుపయోగించుము.

టమిల్‌నాడు ఆయుర్వేదిక్ ఫార్మసీ, లిమిటెడ్.

తపాలపెట్టె 278,
ఎగ్మూరు : : మద్రాసు.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం.

టైఫస్, టైఫాయిడ్, ఉన్నము, స్మారకము తప్పట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS.
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.



స్వస్తిక్ ఆయిల్ మిల్సు, లిమిటెడ్,
వాడాల, బొంబాయి 15.
సేల్సుడిపో: 158 బి, బ్రాడ్వే, మద్రాసు.

గంటల పంచాంగం

తారణ సం॥ వైశాఖ బ॥ చవితి
1944 సం॥ మే 12 శుక్రవారం

సూ॥ చ ప 11-18 పూసా తె 5-25 వర్జ్యం ప 3-30 మొ 5-3 కు.

బు॥ పంచమి మే 13 శనివారం

శ॥ పం ప 9 40 ఉసా తె 4 15 వర్జ్యం ప 1-1 మొ 2-33 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ వైశాఖ బ॥ చవితి
శుక్రవారము

ఆస్ట్రేలియా ఆక్రోశన

బ్రిటిషు సామ్రాజ్యపుస్థితి, ప్రస్తుతము మూసలోపోసి కరిగింపబడుచున్న లోహపుస్థితి నలెనున్నది. సంగ్రామానంతరం, ఏర్పడు ప్రపంచ పరిస్థితుల నెదుర్కొనుటకుగాను, తమసామ్రాజ్యమును బలవత్తర మగు సంస్థగ నొనర్చి ఏకముఖముగ నడిపించుకొనుట యెటులనా యను ప్రశ్న ఆంగ్ల సామ్రాజ్యనాయకుల నాందోళనపరచుచున్నది. ప్రస్తుతము లండనునందు సమావేశమై యున్న అధినివేశప్రధానుల సమావేశమున దీర్ఘముగ చర్చింపబడుచున్న అంశములయందిదియే ప్రధానస్థానము నాక్రమించుచున్న దనువిషయము యెల్లరకు దెలిసిన "రహస్యము."

జనాభాయందు చూచినను, విస్తీర్ణమునందు చూచినను, ఆర్థికసంపత్తియందు చూచినను, బ్రిటిషు సామ్రాజ్యనిర్మాణమునకు భారతదేశమే పునాదినంటిది. అందుచే, సంగ్రామానంతరము భారతదేశపు ప్రతిపత్తిని గురించి ఈ సమావేశమునందు చర్చింపబడు నని విషయజ్ఞులు దెలుపుచుండిరి. జాతీయమహాసభద్వారా భారతీయులు, సంపూర్ణస్వాతంత్ర్య ప్రతిపత్తి నిదివరకే ప్రకటించియుండిరి. ఆస్వాతంత్ర్యమును నిరాకరించుటకు బ్రిటనుకును ఇతర అధినివేశములకును ఏ విధమగు అధికారము గాని కలదని భారతీయు లంగీకరింపరు. కనుక, అధినివేశ ప్రధానుల సభవారు భారతస్వాతంత్ర్యమునకు పరిమితుల కల్పించు నిర్ణయముల గావించి యున్నను అవి నిరర్థకములై పోకతప్పదు.

అందుచే, బ్రిటిషు ప్రభుత్వమీ భారతసమస్యను అధినివేశములతో చర్చింపదలపెట్టకున్న బాగుండెడిది. ఈ విషయమున అధినివేశములు కేవలము స్వలాభదృష్టితో డనే వ్యవహరించు నని ఈ దేశమున చాలమంది మొదటినుండియు అనుమానించుచునే యుండిరి. ఆస్ట్రేలియా ప్రజానాయకులలో నొకరును వార్తాపత్రికాయజమానియు నగు సర్ కీత్ మార్డాక్సుగారు వెల్లడించిన అభిప్రాయముల గాంచినయెడల నీ యనుమానములు నిరాధారమైనవి గావని వెల్లడి యగును. వీరు తమపూర్వికులు గూడ బ్రిటిషు సామ్రాజ్యనిర్మాణమునకు శ్రమించి ప్రాణముల నర్పించియుండిరని దెలుపుచు, తమతో సంప్రదింపకుండ, భారతదేశమునకు బ్రిటిషు ప్రభుత్వము, అధినివేశప్రతిపత్తిని వాగ్దానమొనర్చినందుకు సణుగుకొనిరి. నిజముగ భారతదేశమున కట్టి ప్రతిపత్తి నొసగవచ్చో, బ్రిటనేగాక, అధినివేశములుగూడ ఆర్థికముగ దుర్బలమైపోవునని యు, బ్రిటిషుయువకుల అవకాశములుతగ్గిపోవునని యు హెచ్చరించిరి.

వీరిలో సామ్రాజ్యాభివృద్ధికి ఆస్ట్రేలియావారు గాని ఇతర అధినివేశములలోని శ్వేతజాతుల వారు గాని ఏమి త్యాగముల నొనర్చిరో మాకు తెలియ దని అంగీకరించెదము. ఆంగ్లదేశమున ఘోర నేరముల నొనర్చి ద్వీపాంతరవాస శిక్షల విధింపబడిన నేరస్తులు మొదట ఆస్ట్రేలియాకు పంపబడెడివారనియు, నేటి ఆస్ట్రేలియా జనాభాయందు, ఆ విధమగు శ్వేత ఆగంతుకుల సంతతి యే అధికమనియు చరిత్రలు దెలుపుచున్నవి. ఇక ఆఫ్రికా ప్రాంతములలో గాని, హాంకాంగు, చైనా, మలయా, బర్మా మొదలగు దూరప్రాచ్యదేశములలో గాని బ్రిటను కొరకు పోరాడినదీ, తమ రక్షమును నదులుగా ప్రవహింపచేసినదీ భారతీయ సైనికులను విషయము, శ్వేత చరిత్రకారులచే రచింపబడిన గ్రంథములు గూడ ఇంకను అంగీకరించుచునే యున్నవి. అందుచే, సర్ కీత్ గారు, భారతదేశ భవిష్యత్తును గురించి తమ మనుగూడ సంప్రదింపవలెననుటకు, తమ పూర్వికులు సామ్రాజ్యస్థాపన కొనర్చిన త్యాగములపై నాధారపడకున్న బాగుండెడిది. కాని, భారతదేశమునకు అధినివేశస్వాతంత్ర్య మొసగినయెడల, భారతయువకులకు రావలసిన అవకాశములను, ఆర్థిక లాభములను అడ్డుకొట్టి ఇదివరకువలె తామే అనుభవించుటకు వీలుండదని సర్ కీత్ గారు వెల్లడించిన అనుమానములు మాత్రము నిజము. స్వతంత్రభారత మీయన్యాయముల నేమాత్రము సహింపదు. సర్ కీత్ గారి వాదమువలన—బ్రిటిషు సామ్రాజ్యము స్వలాభములకొరకే కేర్పరుచుకొనబడిన దను విషయమును బయల్పరచిరి.

సర్ కీత్ గారింతటితో నాగలేదు. అపారసైనిక బలసంపన్నమగు భారతదేశము స్వతంత్రమైన యెడల నది యేవైపు మొగ్గుదల చూపునో ఇపుడు చెప్పుట కష్టమనియు, ఇది ఎప్పటికైనను, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మొదలగు దేశముల ప్రాబల్యమునకు ప్రతిబంధకము గావచ్చు ననియు, బ్రిటిషు అధినివేశములు ఈవిషయమునుగూడ ఆలోచించుకొనునిదితమ అంగీకార మొసగుటకు వీలుండదనియు గూడ అతడు హెచ్చరించెను. అనగా, భారతీయులు భవిష్యత్తునం దెపుడైన తమ కెదురు తిరుగవచ్చునను కారణముచే, భారతదేశమును పారతంత్ర్యపాశములచే బంధించి యుంచవలెనని వీరి అభిప్రాయమని వేరుగ చెప్పనక్కరలేదు. ఈ అధినివేశములు, ఋజుమార్గమున ప్రవర్తించుచో, ఇతరులగాంచి ఇంతగ నెందుకు భయపడవలెనో దెలియకున్నది. సర్. కీత్ గారి వాదము నంగీకరించుచో ప్రపంచమున, సభ్యత శాంతి నశించి ఆటవికత్వము చెలరేగును. బలవంతమగు ప్రతిదేశమును తన పొరుగు దేశములనే గాక, దూరస్థములగు దేశముల గూడ ఆక్రమించుటయం దెట్టి దోషము నుండదు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలు భారతదేశమును నిటులకట్టి యుంచగలవు సరే. భారతదేశముకంటెను బలవత్తర మగు చైనా, ఆస్ట్రేలియాకు సమీపముననే యున్నది. ఇట్టిభయముచే, కీత్ గారు చైనాను గూడ ఆక్రమించిస్వాతంత్ర్యమునిరాకరించి యుంచవలె నని వాదించెదరా? వీరి పరరాజ్యాక్రమణ వాంఛకు అంతమెక్కడ.

గాంధిజీ విడుదల చాలదు

రాజకీయ ఖైదీలందరి విడుదల అవసరం

ప్రభుత్వవిధి: సి. ఆర్. రెడ్డి, మున్షీగార్ల ప్రకటన

బొంబయి, మే 10:—బొంబయి మాజీ న్యాయశాఖామంత్రి కె. యం. మున్షీ గారిలా ఒక ప్రకటన చేసినారు:

"భారతదేశమూ, గాంధిజీ సందేశము ఒక నూతన జీవితమునకు ప్రాణవాయువుగ నుండెనో అప్రపంచభాగము, దీర్ఘనిట్టూర్పు విడిచినది. ఈ 2 సంవత్సరములలోనూ 2 వ మారు గాంధిజీకి ప్రాణాపాయస్థితి సంప్రాప్తమైనది. మొదటి దఫా ఒక మహాత్రఘటన ఆయనను కాపాడినది. 2 వ దఫా బ్రిటిషు రాజకీయ వేత్తల విపరీతోదయం వారిని రక్షించినది. గాంధిజీ ఆరోగ్యం మరీక్షీణించక పూర్వమే విడుదలచేసి భారతజాతిబాధను తొలగించిన వేవెల్ ప్రభువు, తదితర బ్రిటిషు రాజకీయవేత్తల ఉదాత్తతను గుర్తింపవలసించె. తమ విధానమువలన దేశమునందు ప్రారంభమైన సంక్షోభాంకము ముగింపబడవలయునని బ్రిటిషు రాజకీయజ్ఞులపక్షాపకము చేయవలయును.

"భారతదేశం పూర్తిగా ప్రజాస్వామిక తత్వంగల దేశం. తన స్వాతంత్ర్యాన్ని ప్రేమించుచుంది. తన శత్రువుల అసహ్యించుకుంటుంది. ఏ సిద్ధాంతం, విశ్వాసంపైన ప్రపంచ స్వాతంత్ర్య దేశాల సమాఖ్య నిర్మాణం కాగలదో అట్టి సిద్ధాంతంతో భారత భావిభాగ్యస్థితి ముడివడివుంది. గాంధిజీ కేవలం భారతీయుల స్వాతంత్ర్య కాంక్షనుమాత్రమే ప్రతిఫలింపజేయుట లేదు. ప్రపంచయొక్క నైతిక అంతఃకరణస్వనియే గాంధిజీ. నేటి ఆయుధబల సంఘర్షణలు ఆఖరై మానవజాతి తిరిగి స్వాతంత్ర్యం, న్యాయం, ప్రేమ ప్రతిష్ఠలకు మరలనప్పుడు అజరమైనది ఈ ఆశ ఒక్కటే.

"చారిత్రికకారణ జనితమగు దుస్సంఘటన ఎప్పుడు ఆంగ్లభారత సంబంధముల విషమింపజేసినది. సామ్రాజ్యధోరణి, భారతదేశంలోని బ్రిటిషు నిరంకుశత్వం, వేళ్లు నాటుకపోయినపరస్పర అపనమ్మకం ఇవన్నీ ఇండియా, ఇంగ్లండుదేశాల నొకదాని కింకొకటిని దూరంచేసినవి. 150 సంవత్సరముల సంపర్కంవల్ల ఉభయప్రజల మంచిచెడ్డలు ఒకటిగా మిళితమైపోయినవి. కాని గతి పాతికసంవత్సరముల సంఘటనలూ, ఇరువురమధ్య సామరస్యం కలుగజేయుటకు వీలులేకుండ చేసినవి.

"మైత్రికి ముందు పరస్పర గౌరవం, విశ్వాసం వుండాలి. బ్రిటిషు మైత్రి కొరకు, బ్రిటిషు హృదయ పరివర్తన కొరకు గాంధిజీ తపించినంతగ మరెవ్వరూ తపించుటలేదు.

"భారత బ్రిటిషు సంబంధముల పునఃపరిశీలనకు ఇది చాల మంచి సమయం. యుద్ధగమనం మారిపోయింది. యూరపియన్ సంఘర్షణసమాప్తి కొలదిమాసాల్లోనే జరుగవచ్చు. జపానుయుద్ధానికి భారతదేశంలో తీవ్రమైన కృషి జరుగవలసి వుంది. గాంధిజీ విడుదల వార్తతో సంతోషపరవశమైన ఈ సమయంలోగల అవకాశాలను భారత భవిష్యత్తులో ఆసక్తిగలవా రెవ్వరునూ వదలజాలరు. వెనకటి తప్పులను తిరిగి చేయడం అతితేలిక అయిన పద్ధతి వాటిని నివారింపకపోవడం ప్రమాదాస్పదం. అత్యవసరమైన పనులను జేయుటకిదే తరుణం."

సర్ సి. ఆర్. రెడ్డిగారిప్రకటన

చిత్తూరు, మే 11:— "గాంధిగారు విడుదలైనందుకు సంతోషం. కాని ఆ విడుదల చాలదు. ఇతరకాంగ్రెస్ నిర్బంధితుల సందర్శి ప్రభుత్వం విడుదలచేయాలి. కాంగ్రెస్ వారున్నూ తమ విధానమును మార్చుకొనవలెనని కోరుచున్నాను అని సర్. సి. ఆర్. రెడ్డిగారు గాంధిజీ విడుదలపై ఒక ప్రకటనచేసినారు.

రాజమండ్రి మున్సిపాలిటీ రద్దుచేశారు

మద్రాసు, మే 10 :

కక్షులవల్ల రాజమహేంద్రవరం పురపాలకసంఘ పరిపాలన అసంతృప్తికరంగా వుండటంవల్ల ఇదివరు మున్సిపాలిటీని మద్రాసు గవర్నరుగారు రద్దుచేశారని ఇవాళటి గెజెటు ప్రకటన తెలుపుతోంది. రద్దుపుత్తర్వు మే 9 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది. ఆగస్టు రెండో తేదీన పునర్నిర్మాణం జరుగుతుంది.

బర్మాయుద్ధం

1 వ పేజీ తరువాయి

భయంకరంగా పోరుతున్నారు. కొహిమా కొండపై వర్షాకాలం తిష్ఠవేసే సంకల్పం బాగా గోచరిస్తోంది. ఆఖరుతీరం వుండేదాకా పోరేస్తే వుంది. అప్పుడుగాని వాని ఆశలు అడియాసలనీ, వానికోర్కెలు తీరనికోర్కెలనీ, తెలుసుకొనేట్టు లేదు. చచ్చేట్టు దెబ్బలు తింటున్నా మొండిగాశిఖండిలా, ఆక్రోశంతో నిలచి ఎదిరిస్తూనే వున్నాడు. మనం అడుగులో అడుగువేసుకొంటూ - మెల్లిగా అయితే నేం - తప్పకుండా వాణ్ణి తుడిచిపెట్టి వచ్చేస్తాం. ఇప్పటికి 30 స్థావరాల నంచి వానిని తరిమి వచ్చినామని ద్విసహస్రం శత్రువులను యమసదనాని కంపినామనీ 14 వ సేన పరిశీలకుడు వ్రాస్తున్నాడు.

ఒక చిన్న సేన వుండగా చూచి ముందు ముందు వున్నదృశ్యంలో కొహిమా కొండపైవచ్చి కూర్చున్నాడు గాని కాలూనుకొని మన దెబ్బలు తట్టుకోవటం అంత సులభమా? మన రహదార్లపైకి రావటానికి వాడు వేసిన పన్నాగం నెగ్గాలంటే వాడు మనదెబ్బలకు నిలవగలగాలి. రోజు రోజూ కనిపించే మేఘాలు కురిసేవర్షాలు కొద్ది రోజుల్లోనే ఇంకో శత్రువును తట్టుకోవాలిరా అని వాడికర్థం తెరవవచ్చు. అయితే వానలు రావటం వానికి అనుకూలం కాదు. మనకూ గాదు. అయితే నష్టంమటుకు వాడికే ఎక్కువ. ఎందుకంటే వాడికి అంతదూరంనుంచి సప్లయిలు రావటం కష్టం. వాడు అనుకున్నట్లుగా వాని పథకంపారలేదు.

అధికార ప్రకటన

కొహిమా పొలిమేరలందు శత్రుబాహ్యరక్షణ స్థానాలపైకి మనసేనలు కదిసినవి. ఈ పరిసరాల్లో శత్రువు కొంత స్థానబలిమి కలిగేవున్నాడు. అంతకన్న పెద్ద విశేషమేమీ లేదు. ఆరఖాన్ పర్వతాల్లో ప్రశాంతంగానే గడచిపోయింది. ఇంఫాల్ వుత్తరాన, కంగ్లా టొంగ్బి ఈశాన్యాన దుర్గమప్రాంతాల్లో మనం కొంత ముందుకుపోయాం. బిషణ్‌పూర్ దక్షిణాన నిన్న మనం దెబ్బతీసిన గ్రామం దగ్గిరే యుద్ధం జరుగుతోంది. శత్రుశిబిరాలెన్నో మన కంటబడినయి. పాలెల్ రోడ్డున 2 శత్రుదాడులను తిరుగగొట్టాం. పోర్టు హెడ్జులో యలో నిన్న 2 శత్రుదాడులను తిరుగగొట్టాం. మోగాంగ్ రంగంలో హెలోనది దక్షిణాన చైనా సేనలు శత్రుబలస్థావరాలపై లంఘించినయి పోరుసాగుతోంది. మోగాంగ్ దక్షిణంగాను, కథాకీశాన్యంగాను యీ పరిసరాల్లోను శత్రువుకు యెక్కువ నష్టం కలిగించామని ఆగ్నేయ ఆసియా కమాండువారి 10 తే ప్రకటన విడికంచేస్తోంది.

ఇంఫాల్ రంగ యుద్ధం

బిషణ్‌పూరు దక్షిణంగా ఇంఫాల్ టిడ్డిరోడ్డున నిత్యూంగ్ గ్రామం వుంది అది శత్రుస్వాధీనంలో వుంది. ధానికోసం 8 వ తేదీ మధ్యాహ్నం అరగంటపైగా భీషణమైనపోరు సాగింది. గ్రామం అంతా మంటలపాలైపోయింది. మన విమానాలు బయలుదేరేసరికి మేఘాలు కమ్ముకు వచ్చినయి. బిషణ్‌పూరు పడమర కొండల్లో పెద్దకర్ర పడింది. మనం లక్ష్యంగా పెట్టుకున్న గ్రామం మనకు కనిపిస్తుందా లేదా అనిపించింది. ఇంతలోనే మేఘాలు తొలగిపోవటం, మన విమానాలు పోయి బాంబులు వెయ్యటం కండ్లారా చూశాం. మంటలు, పొగలు, ధ్వనులు, ప్రేలుళ్ళు మిన్నుముట్టినయి. ఇంతవరకు 6000 మంది శత్రువులు ఇంఫాల్ రంగాన రెండు నెలలలో నిహతులయ్యారు. చిండ్విన్ నది, ఇంఫాల్ మైదానం అంచులమధ్య దుర్గమారణ్యాల్లోనూ, వున్నతమైన పర్వతాల్లోనూ యుద్ధం సాగుతోంది. ఎల్లాయితేం మనసేనలను వెనక్కు తోసుకుంటూ ఇంఫాల్ మైదానం అంచుకు శత్రువులు చేరారు. అక్కడ హురుకుపోయి గుడ్లు వప్పగించి చూస్తూ కూర్చున్నారు. రాను రాను దెబ్బ దగ్గిరపడుతోంది. మనం మెల్లి మెల్లిగా శత్రువును ఒక కొండ మీంచి ఇంకో కొండపైకి, ఒక వూరునుంచి ఇంకో వూరుకి వెనక్కు నెట్టుకు పోతున్నాం.

కలకత్తాలో విమానదాడి హెచ్చరిక

కలకత్తా, మే 10:

ఇవాళ తెల్లవారుజామున కొన్ని నిముషాలపాటు విమానదాడి హెచ్చరిక జరిగింది. కొంతసేపయినాక భద్రతాదాలు జరిగినయి. వచ్చిన విమానాలు మిత్ర విమానాలేగాని శత్రువిమానాలుకావని తేలిపోయింది అనిప్రాచ్య సైనిక కేంద్రప్రకటన తెలుపుతోంది.

మదరాసు విశ్వవిద్యాలయ పరీక్షాఫలితాలు

బి. ఎ. ఆనర్సు (ప్రిలిమినరీ)

మదరాసు, మే 11 :

ఇటీవల జరిగిన మదరాసు విశ్వవిద్యాలయ పరీక్షలలో ఈ క్రింది నంబర్లవారు తీర్ణులైరి..

నెం. 1 2 3 6 9 10 12 14 to 19 21 22 24 to 27 29 to 35 37 39 to 43 45 to 66 70 to 72 74 to 76 78 80 82 to 89 91 to 95 98 to 102 104 109 to 123 125 to 127 129 130 132 134 135 137 138 141 to 143 145 146 148 to 152 154 to 170 172 to 176 178 to 180 182 to 200 202 to 205 208 to 210 212 217 to 219 221 222 224 to 227 231 to 237 239 to 241 243 to 247 249 to 253 255 to 263 265 267 269 270 273 to 275 277 278 281 to 287 289 291 to 299 302 306 307 310 to 313 317 to 322 324 to 336 338 339 మరియు 341.

సైన్స్

1-A లెక్కలు

మొదటి తరగతి : 7 13 49 53 56 60 69 123 129 130 165 174.

రెండవ తరగతి : 50 52 54 57 59 62 78 80 81 87 119 133 138 142 147 149 152 161 271.

మూడవతరగతి : 9 11 12 14 55 58 61 63 64 66 to 68 70 72 75 77 82 83 85 86 88 120 to 122 124 to 128 132 134 to 137 139 140 144 148 150 151 153 154 157 158 160 163 164 166 170 173 178 181 to 183 185 188 269 270.

బి. ఏ. కు సిఫార్సు చేయబడినవారు : 10 51 79 141 143 155 156 167 171 175 to 177 179 180 186 187.

ఫిలాసఫీ (బ్రాంచి 2)

1-వ తరగతి : 191.

2-వ తరగతి : 18 189.

3-వ తరగతి : 17 19 190.

హిస్టరీ

1-వ తరగతి : 2 5 20 22 202 205 274.

2-వ తరగతి : 1 3 4 6 21 192 203 204 278 275.

3-వ తరగతి : 23 193 194 195 198 నుంచి 201 వరకూ.

బి. ఎ. డిగ్రీకి సిఫార్సు చేయబడినవారు : 197.

ఇకనామిక్సు (4)

1-వ తరగతి : 25 26 31 33 92 95 212 221 227 230 237 248 256 258 261.

2-వ తరగతి : 27 to 30 32 34 35 89 96 99 100 103 104 109 112 to 116 206 to 209 211 215 216 218 to 220 224 226 228 229 231 233 235 236 241 246 247 250 251 252 254 257 259 260 276 to 278.

3 వ తరగతి:—నెం. 90 91 94 97 98 101 102 105 నుండి 108 110 111 117 118 210 213 214 217 222 223 232 238 240 243 245 249 253 255.

బి ఏ. కు సిఫార్సు కాబడినవారు:—నెం. 225 244.

ఇంగ్లీషుభాష సారస్వతం (VII) ఫలితాలు తర్వాత ప్రకటింపబడును.

సంస్కృతం

2 వ తరగతి:—267 మాత్రం.

3 వ తరగతి:—268 281.

ఎం. ఏ. 1 తరగతి లెఖ్ఖలు

2 వ తరగతి:—నెం. 28 54.

3 వ తరగతి:—నెం. 20 21 46 to 48 50 52 53 55.

హిస్టరీ

1-వ తరగతి:-8, 24.

2-వ తరగతి:-2, 3, 4, 7, 10, 58.

3-వ తరగతి -1, 5, 9, 11, 23, 109

ఇకనామిక్సు

1-వ తరగతి:-34.

2-వ తరగతి:-60, 62, 63. 65, 67, 110.

3-వ తరగతి:-31, 32, 59, 61, 64, 65.

ఇంగ్లీషేతర భాషలు

2-వ తరగతి:-12, 68.

3-వ తరగతి:-37.

ఇంగ్లీషు ఫలితాలు తరువాత ప్రకటింపబడును.

బ్రాంచి 12-హిందీ-ఎవ్వరూ కృతార్థులు కాలేదు.

బి ఎస్. సి. (ఆనర్స్)

మొదటి భాగం, ఇంగ్లీషు

నెం 1 నుండి 12 వరకూ 36 నుంచి 50 వరకూ 85 నుంచి 91 వరకూ 94 96 నుంచి 103 వరకూ 106 107 171 173 174.

పార్టు 2-బ్రాంచి 3 కెమిస్ట్రీ

1 వ తరగతి-135 137.

2 వ తరగతి-130 నుంచి 135 వరకు 138 మరియు 139.

3 వ తరగతి-128 129 మరియు 176.

బి. యస్. సి. ఫలితాలు

పార్టు 1 ఇంగ్లీషు

నెం. 1 2 4 to 6 8 13 to 15 17 to 20 45 48 50 to 52 54 56 58 61 to 64 67 79 74 76 77 79 to 81 83 to 89 95 to 100 115 118 183 184 186 188 193 to 195 197 199 201 203 249 250 253 to 255 257 260 262 263 266 268 273 274 276 279 to 285 287 293 296 298 300 302 304 307 to 312 317 319 323 410 411 413 to 417 420 to 423 425 426 429 to 434 437 to 441 443 445 449 451 to 462 464 466 469 470 472 to 475 477 to 479 481 482 488 489 491 495 to 500 503 589 593 to 601 604 606 609 611 to 617 619 622 to 626 629 632 to 641 643 to 645 647 to 650 655 656 660 661 664 665 667 669 to 676 680 681 683 685 688 to 691 693 695 698 to 700 704 709 to 712 719 722 724 725 839 to 844 846 to 851 853 to 867 870 to 889 890 to 897 899 to 914 916 to 923 925 to 930 932 936 937 942 to 945 948 950 952 to 956 959 965 966 969 970 973 975 979 982 983 985 to 990 996 998 to 1000 1004 1006 to 1009 1011 1012 1016 1017 1021 to 1026 1028 to 1032 1036 1038 1040 to 1044 1046 1052 1053 1055 1056 1058 1060 1063 to 1065 1067 1070 1071 1074 1076 to 1080 1083 1088 to 1093 1095 to 1103 1105 1106 1108 1109 1111 to 1114 1117 to 1119 1122 to 1126 1129 1132 1134 to 1139 1141 1142 1151 1153 1154 1450 to 1456 1458 1460 1461 1463 1466 1468 to 1474 1476 1477.

బి. ఒ. యల్. డిగ్రీ

ఇంగ్లీషు I

థర్డ్‌క్లాస్ : 3 4 42 to 46 58 60 to 64 66 67.

బి. కామ్. 1 వ భాగం. ఇంగ్లీషు

2 3 4 7 10 నుండి 22 24 26 to 37 39 to 45 47 to 55 58 to 61.

బి. యస్. యస్. సి. 1 వ భాగం

నెం. 1 మాత్రం

బి. వి. యస్ సి.

ప్రిలిమినరీ

2 వ క్లాసు: 2 4 6 to 9 12 14 19.

ఇంటర్మీడియేట్ పార్టు I

2 వ క్లాసు : 21 32 34 to 37.

పార్టు II

2 వ క్లాసు : 41 42 45 47 48 50 53 54.

ఫైనల్

2 వ క్లాసు : 57 to 60 62 64 to 68 72 73.

గాంధీజీ

1-వ పేజీ తరువాయి

యిల్లో బొంబయికి బయలుదేరినారు. ఇంకొక 20 నిముషాలకు రైలు బయలుదేరుతుంది అనగా, మీరాబెన్ స్టేషన్‌కు వచ్చి రైల్వే అధికారులు గావించిన ఏర్పాటుల పరిశీలించినది. గాంధీజీకొరకు ప్రత్యేకించిన రెండవతరగతిబండికి చుట్టూతా వరండా కలిగివున్నట్లు మీరాబెన్ చూచి, అలాంటిపెట్టె గాంధీజీకి ఇష్టంగా వుండదనీ, అంతకంటే మూడవతరగతి పెట్టె అయితేనే గాంధీజీకి బాగుంటుందనీ సూచించగా రైల్వే అధికారులు వెంటనే ఒక మూడవ తరగతిబండిలో ఏర్పాట్లుచేసిరి. పదినిమిషాలకు రైలు బయలుదేరుతుందనగా గాంధిజీ, ట్రేమక్కు వచ్చిరి. కుర్చీలో కూర్చొబెట్టి గాంధిజీని రైలుపెట్టెలోనికి తీసుకొని వెళ్లిరి. ధాకర్సీసతి, డాక్టర్ దిన్షా మెహతా, (ప్రకృతి చికిత్సా నిపుణులు) గాంధిజీ కార్యదర్శి ప్యారేలాల్, డాక్టర్ సుశీలా నాయర్, ప్రభృతులు గాంధిజీవెంట వచ్చిరి.

ఎప్పుడు ఏ రైలుకు గాంధిజీ వెళుతారో తెలియనందువల్ల పూనాస్టేషనువద్ద జనసమ్మర్దము అంతే లేదు

బాలకుని బహుమతి

బొంబాయి, మే 11:—పన్నెండేళ్ళ బాలుడొకడు గాంధీజీని చూడడానికి దాదర్ నుంచి అల్లా నడిచి వచ్చినాడు. గాంధిజీని సమీపించి ఒక ఫలము నొసగెను. గాంధిజీ ప్రశ్నకు సమాధానమిస్తూ తాను ఫలమును. తనకు తనబంధువుల పుడపుడిచ్చిన డబ్బుతో కొంటినని జవాబిచ్చాడు." ఈ ఫలం నాకోసమే తెచ్చావా" అని గాంధిజీ అడిగారు.

"మీకోసమనే తెచ్చినాను. అయితే మీ ఇష్టప్రకారం ఆ పండును వినియోగించుకోవచ్చు" అని ఆ పిల్లవాడు సమాధానం చెప్పినాడు.

కార్యక్రమ నిర్వహణలో లోపంలేదు

పూనా, మే 10:—అనారోగ్యంగా వున్నాడైనందున కార్యక్రమం గడియారం లాగా నడిచిపోతోంది. ఆగంతుకులపై విధింపబడిన ఆంక్షలు, గాంధిజీ స్వంత కృషి ఫలితంగా ఆయన ఆరోగ్యం కొంత అభివృద్ధిని సూచించుతూ వుంది.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

హిందూపురం

మే 8:— బెల్లకాగితాలు దొరకడం చాలా దుర్లభంగా వుంది. బ్లాకు మార్కెట్టులో విక్రయం విరివిగా జరుగుతూ వుంది.

బెజవాడ

మే 8:— శ్రీ॥ శ్రీ॥ డి భక్తవత్సలరావు గారిపేర ఒక ఫుట్‌బాల్ టూర్నమెంటు జరుపుటకు నిశ్చయింపబడి రెండు కమిటీలు ఏర్పాటు చేయబడినవి.

గుంటూరు

మే 8: గవర్నమెంటు మహమ్మదీయ ఉన్నత పాఠశాలాధ్యక్షునంలో గుంటూరు జిల్లా పోస్టుమెన్ యూనియనువారు గుంటూరు పోస్టుమేస్టరుగా వుండి రిటైరైన సచేమయ్యర్ గారికి తేనీటి విందొసగిరి.

చిత్తూరు

మే 8: చిత్తూరు కాంగ్రెస్ వారులు శ్రీ పొట్టి ఆళ్వారుశెట్టిగారు గాంధిగారి హరిజనోద్ధరణనిధికై 25/- రూపాయలను వారి యాంతరంగిక కార్యదర్శి ప్యారిలాల్ గారి పేరట నీ దినము తంతిమణి మార్డరుద్వారా పంపిరి.

చీరాల

మే 8: స్థానిక డిప్యూటీ తహసీల్దార్ ఇ. కోటిరెడ్డిగారు బాపట్లకు బదలీ చేయబడినందున వారిస్థానే టి. త్రియంబకంగారు నియమింపబడిరి. సబ్ ఇన్‌స్పెక్టరు ఎన్. పాడేగారు తెనాలిస్టేషనుకు మార్చబడిరి. జి. శ్రీమంతుగారు చీరాల సబ్ ఇన్‌స్పెక్టరుగా నియామకమైరి.

పొన్నూరు

మే 8:— భావనారాయణస్వామివారి కల్యాణ మహోత్సవములు, రథోత్సవములు జయప్రదముగా జరిగినవి. ఈ సందర్భంలో స్వామివారి సత్రంలో శ్రీ చింతల పూడి శేషగిరిరావుగారి యధ్యక్షతను కొప్పరపు కుమారసోదరకవుల అష్టావధానము జరుపబడెను.

జమ్మలమడుగు

మే 9: నిన్నటిదినం రాత్రి యీ గ్రామము శ్రీ కుసుమహరనాథ సేవా సంఘమువారు శ్రీ మహాత్మాగాంధిగారి ఆరోగ్యము త్వరగా అభివృద్ధిచెంది తిరిగి రాజకీయరంగములో ప్రవేశించి రాజకీయ ప్రతిష్టంభనము తొలగించుటకుగాను శ్రీ హరనాథ భజనమందిరములో ప్రార్థనలు, భజనలు గావించిరి.

తెనాలి

మే 8:— జాతీయాభిమానమను మిషతో నేడు కొన్ని పార్టీలవారు చేయుచున్న మోసములను తొలగించుటకు స్థానిక జాతీయవారులు గన్న సేవాలీగ్ క్లబ్ ను స్థాపించిరి. ఒక గ్రంథాలయమును, ఒక వార్తా పత్రికను ప్రారంభించి ఈ ప్రమాదమును ఎదుర్కొనవలెనని అధ్యక్షులు బి. కనక సుందరంగారు చెప్పారు. తాత్కాలిక కమిటీ, నన్నపనేని వెంకట్రావు కన్వీనర్‌గా ఒకటి ఏర్పాటైంది. కట్లూరి చంద్రమౌళి, వడ్లమూడి గోపాలకృష్ణయ్య, పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రిగార్లు జాతీయక్లబ్ ప్రారంభాశ్యకతను గురించి ప్రసంగించిరి.

వార్షికోత్సవాలు

తెనాలి, మే 8: కూచిపూడి ఆర్యసమాజం నాల్గవ వార్షికోత్సవం 6, 7, తేదీలలో జరిగింది. పలుప్రాంతములనుండి ఆర్య విద్వాంసులు వచ్చిరి. ఆలవర్తి రామకృష్ణయ్యగారు కీర్తిశేషులైన తన కుమారుని స్మారకార్థం సమాజమునకు 1,000 రూపాయలు విలువగల ఒక భవనమును ఇచ్చిరి. ఈ భవనమునకు ప్రసాదాలయ మని నామకరణం చేయబడెను.

ఏలూరు, మే 8: స్థానిక మునిసిపల్ ఉన్నత పాఠశాల పాతవిద్యార్థి సంఘ వార్షికోత్సవం భమిడిపాటి కామేశ్వరరావు గారి అధ్యక్షతను జరుపబడెను.

పెనుగొండ, మే 8: ఈ తాలూకా రొద్దంగ్రామ బాలుర పాఠశాల, వార్షికోత్సవం సబుకలెక్టరు ఎ. యస్. నాయక్ గారి అధ్యక్షతను 6 వ తేదీ జరుపబడెను. ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి గారు గత సంవత్సరము నివేదికను జదివిరి. రా॥ సా॥ రాజారావుగారు బాలుర నడవడిని గురించి వుపన్యసించిరి. రాత్రి 'శివజలంధర్' నాటకము పాఠశాల బాలురచే ప్రదర్శింపబడెను.

భీమునిపట్నం: స్థానిక ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ వార్షికోత్సవం కోట అప్పలనరసయ్యగారి అధ్యక్షతను జరిగింది. విజయనగరం మహారాజా కళాశాల ఆంధ్రాచార్యులు శ్రీ పి. లక్ష్మీనారాయణగారు 'రసభావములు' అను విషయమునురించి వుపన్యసించిరి.

డిటెన్యూలు

1942 అక్టోబరులో డిటెన్యూగా ప్రభుత్వంచే నిర్బంధంలో వుంచబడిన మగపిల్ల సెట్టిగారు ఒకమాసం పరోలుపై అమరావతి జైలునుంచి విడుదల చేయబడిరని బెజవాడనిలేఖరి వ్రాయుచున్నాడు.

ఐ. సి. యస్. వుద్యోగికేసు

తాను నిర్దోషినని 1 వ ముద్దాయి

టి. యస్. స్వామినాథన్‌గారి వాఙ్మూలం

రాజమహేంద్రవరము, మే 8: శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్., కె. అచ్యుతరామయ్యగార్ల మీద తేబడిన క్రిమినలు కేసులో నేటి ఉదయము మూడవపర్యాయము 121 వ ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ కె. సుబ్రహ్మణ్యముగారిని స్పెషల్ మేజస్ట్రేటు రావు బహద్దరు టి. యస్. రాజమయ్యగారు పరీక్షించిరి. రెండవ ముద్దాయి అచ్యుతరామయ్యగారి తరువాత సుబ్రహ్మణ్యముగారు రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుకోర్టులో చెంచి క్లార్కుగా పనిచేసిరి.

ఒక చలానును, కొన్ని డాక్యుమెంటులను సుబ్రహ్మణ్యముగారికి చూపించగా అవి అన్నియు రెండవముద్దాయి దస్తూరిలో నున్నవని సాక్షి చెప్పెను.

మధ్యాహ్నము, స్పెషల్ మేజస్ట్రేటు గారు ఒకటవ ముద్దాయి స్వామినాథన్ గారి స్టేటుమెంటును 8 కార్డు చేసిరి.

శ్రీ స్వామినాథనుగారి స్టేటుమెంటులోని ముఖ్యవిషయములను యీ క్రింద పొందుపరచుచున్నాను. "నేను పూర్తిగా నిర్దోషిని. నామీద దాఖలుచేసిన చార్జీషీటుకు ఏవిధమైన ఆధారములేదు. అది అబద్ధము. ఈ జిల్లాపోలీసు ఉద్యోగస్థులు నాపై యీ ప్రాసిక్యూషనును కల్పించిరి. నేను యిక్కడ జాయింటు మేజస్ట్రేటుగా నున్నప్పుడు యీలా పోలీసు ఉద్యోగస్తులకును నాకును అనేక పర్యాయములు తగవాలు ఏర్పడి మనస్పర్థలుగా పరిణమించినవి. సబ్ ఇనస్పెక్టరులు జి. నరసింహారావు, గోవిందరాజుగార్లు యిచ్చిన సాక్ష్యము 1941 లో సర్కిల్ ఇనస్పెక్టరు కామేశ్వరరావుగారిమీదను తదితర పోలీసు ఉద్యోగస్థులమీదను మానేపల్లి సూర్యనారాయణగారు, తదితరులు దాఖలు చేసిన కేసులు, పోలీసు ఉద్యోగస్తులు సరిగా సమనులు అమలు జరుపులేదని జిల్లా మేజస్ట్రేటుకు నేను పంపిన రిపోర్టు స్టూఆర్టుదొరగారు గవర్నమెంటుకు పంపిన రిపోర్టులు తదితర విషయములు నాపను పోలీసు ఉద్యోగస్తులకును మధ్యతగాదాలున్నవని స్పష్టముగా రుజువు చేయును

1941 లో జిల్లామేజస్ట్రేటుకు నేనొక రిపోర్టును పంపితిని. స్కూలు ఇనస్పెక్టరు కామేశ్వరరావుగారు ఆశ్రయముగా మానేపల్లి సూర్యనారాయణగారిని లాకప్పులోనుంచిరి; తరువాత మానేపల్లి సూర్యనారాయణగారిని ఎత్తుకొనిపోయి దాచి వేయుటకు ప్రయత్నించిరి. మానేపల్లి సూర్యనారాయణగారు క్రిమినలు కేసులు దాఖలుచేయకుండ ప్రయత్నించిరి. ఈ విషయములను నేను రిపోర్టులో వ్రాసితిని. సర్కిలు ఇనస్పెక్టరు కామేశ్వరరావును, సబ్ ఇనస్పెక్టరు పుల్లయ్యను రాజమండ్రినుంచి బదిలీచేయవలసినదిగా సూచించుచు జిల్లామేజస్ట్రేటుకు పంపిన రిపోర్టులో వ్రాసితిని. సర్కిలు ఇనస్పెక్టరు కామేశ్వరరావు మీదనున్న రెండు కేసులను తమ ఛాయలునుండి యింకొకచోటుకు మార్చమని జిల్లా మేజస్ట్రేటుకు పంపిన రిపోర్టులో వ్రాసితిని. ఈ రిపోర్టును జిల్లా మేజస్ట్రేటుగారు జిల్లా పోలీసు సూపరింటెండెంటు అండరు వుద్దుగారికి రిమార్కులతో మిత్తము పంపిరి. అంతట సర్కిలు ఇనస్పెక్టరు కామేశ్వరరావుగారు స్టూ ఆర్టుగారు చెప్పినట్లు "తమ తప్పులను కప్పిపుచ్చుకొనుటకు శ్రీ స్వామినాథన్ గారిపై అనేక నేరారోపణలు చేసిరి." జిల్లాపోలీసు సూపరింటెండెంటు అండరు వుద్దుగారు యీ నేరారోపణలను జిల్లామేజస్ట్రేటుకు విచారణనిమిత్తము పంపుటకుబదులు, తమక్రింది ఉద్యోగస్థులు పోగుచేసిన తప్పుడు సాక్ష్యములన, తమ రిపోర్టుతోకూడా జిల్లామేజస్ట్రేటుకు పంపిరి. జిల్లామేజస్ట్రేటు యీ రిపోర్టును గవర్నమెంటువారికి పంపిరి. దొరతనము వారు రివిన్యూబోర్డు మొదటి మెంబరును లాండురెవిన్యూ కమీషనరును నన శ్రీ స్టూ ఆర్టు దొరగారిని విచారణనిమిత్తము పంపిరి. ధవళేశ్వరములో, రాజమహేంద్రవరములో స్టూఆర్టు దొరగారు సావధానముగాను, సవిస్తరముగాను విచారించి, పోలీసువారు చేసిన నేరారోపణలు తప్పనియు, సృష్టింపబడినవనియు అభిప్రాయము నిచ్చిరి.

నాకు అపకారము చేయుటకు చేసిన ప్రయత్నములు విఫలమగుటచే పోలీసువారి అవకాశమును తీగి తీసికొనిరి. రెండవ ముద్దాయిపై తేబడిన ద్రవ్యాపహరణ కేసులలో నా పేరునుకూడ జేర్చిరి. అప్పటికి సబుడివిజనలు మేజస్ట్రేటుగా నున్న శ్రీ బి. వీరభద్రరావు, శ్రీ ఏ. ఉద్దండరాము పిళ్లెగారు పంపిన రిపోర్టులు పరిశీలించినను, పెద్దాపురం సబుడివిజనలు మేజస్ట్రేటుకోర్టులో, భద్రాచలం జాయింటు మేజస్ట్రేటుకోర్టులో రెండవ ముద్దాయిపై జరిగిన కేసులవివరములు చదివినను, రెండవ ముద్దాయిపై జరుగుచున్న కేసులలో నన్ను ప్రాసిక్యూషన్ సాక్షిగా వేసి, చాలకాలము ముందే నాచేత ఇనస్పెక్టరులు చేయించుటకు బుద్ధిపూర్వకముగా మానివేసెను.

నాకే స్వయముగా జరిగిన నాలను, కేసుల అస్తులను ఒప్పగించినటును, రెండవ ముద్దాయిని నేను పై అర్జీదారు రసీదులు యివ్వమని ఆజ్ఞాపించినట్లున్న పోలీసువారు సాక్ష్యమిచ్చియున్నారు. ఇది అబద్ధము. ఈ సాక్ష్యమును పోలీసువారు సృష్టించినారు. ఇందుకు అనుకూలముగా నంద్యాలట్లు కొన్ని కేసులు డైరీలలోను, డాక్యుమెంటులలోను ఫోర్జరీలను చేసినారు. రెండవ ముద్దాయి యిచ్చిన అశ్రాస్త్రియమను రసీదులను పోలీసువారు అంగీకరించిరి. అట్టి రసీదులు అంగీకరించినందులకు ఆక్షేపణ ఏమియు లేకుండా పోలీసువారి వాదనను లేవదీసినారు. 30-8-43 తేదీని రాజమండ్రిలు డివిజనలు మేజస్ట్రేటుగారు పంపిన రిపోర్టులో యీ విషయమును గురించి వ్రాసిరి.

1941 సి. సి. నెంబరు 23, 164, 168 కేసుల అస్తులు అస్తుల రిజిష్టరులో వ్రాయలేదని నాకు తెలియదు. కేసు దాకట్టులు మీద వ్రాసినట్టు పార్టీలు రానందున యీ కేసులలో వాయిదాలు వేసితిని. కనిపించని రికార్డులలో నాదగ్గర వుండవలసినది, నాదగ్గర వున్నది జరిమానారసీదు బుక్కు. తక్కిన రికార్డులకోబాటు యీ రసీదుబుక్కును శ్రీ వుద్దుగారికి వప్పగింతిని.

రెండవముద్దాయి పెద్ద మొత్తములను నాకాలములోనే కాక, రాజమండ్రిలో అతను పనిచేసిన యిరువురు సబుడివిజనలు మేజస్ట్రేటుల కాలములోకూడ అపహరించెను. శ్రీ కె. కె. దాసు, జె. యల్. వుద్దు, గజపతిరావు నాయుడు, మహమ్మద్ ఇసెమెయిలు, బి. వీరభద్రయ్యగార్ల కాలములోకూడ రెండవముద్దాయి మొత్తములను అపహరించెనని యీ కేసులో దాఖలుచేసిన యఫ్. ఐ. ఆర్‌లను పరిశీలించినచో స్పష్టమగును. ఈ ధనాపహరణ రెండవ ముద్దాయి అఫీసర్లమధ్య జరిగిన కుట్రలన కాదని పై విషయములు స్పష్టముగా రుజువుచేయుచున్నవి.

ఏ విధమున చూచినా రాజధానిలో యెక్కువగా పనిగలిగిన డివిజనులలో రాజమండ్రి డివిజను వకటి. దానికితోడు యుద్ధపుపనికూడా చాలా ఎక్కువయ్యెను. అందువలన రెండవ ముద్దాయి నన్నును, తదితర ఆఫీసర్లను మోసగింపగలిగెను.

నన్ను డిస్చార్జి చేయవలసినదిగా కోరుచున్నాను.

ఇంతటితో నేటికి విచారణ ముగిసెను.

(స్వ. వి.)

పెయింట్లకు ప్రభుత్వం ప్రోత్సాహం

మదరాసు, మే: 11

జ్యోతి పెయింట్సు ప్రొప్రయిటరు అను శ్రీ గోపాలరావుగారికి పరిశ్రమల సహాయ చట్టంక్రింద మద్రాసు ప్రభుత్వం వారు రు 3,600/- ఋణముగ నిచ్చిరి.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం జరిగిన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా రోజు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్షపెట్టింది.

ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును. వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—

లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)

LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

12-5-44 రాజా డైమండ్ ఇండస్ట్రీ వారి

కామధేనుమార్కు వజ్రములు

TRADE MARK

RANGOON
KAMADHENU MARK
CHEMICAL DIAMONDS

REGISTERED

Prompt attention to V. P. P. orders.

ప్రస్తుతకాలపు నవీననగలకు మిక్కిలి పొందికగలిగియున్నవి. మా ట్రేడ్‌మార్కు సీల్‌పాకెట్లను గమనించికొనుడు. ప్రతి షరాబువ్యాపారులయొద్దను దొరకును.

రాజా డైమండ్ ఇండస్ట్రీ,
పెద్దబజారు, :: తిరుచినాపల్లి.

పార్టనర్లు: { ఎం. రామస్వామి చెట్టియార్, ఆర్. సౌరిరాజు, ఆర్. గోవిందరాజులునాయుడు, ఎన్. రామచంద్రన్ పిళ్లై.

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్.

నాటాదారులకు నోటీసు

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, దినవ కార్యక్రమము నెరవేర్పుటకు 1944 సం॥ము మే 28 తేదీ ఆదివారము సా॥ 4 గం॥లకు మచిలీపట్టణములో బ్యాంకు రిజిష్టర్డు ఆఫీసునందు బ్యాంకుయొక్క ఆర్డినరీ జనరల్ మీటింగు జరుగును.

మీటింగు కార్యక్రమము

1. 1943 డిశంబరు 31 తేదీతో అంతమైన సంవత్సరమునకు, డైరెక్టర్ల నివేదిక ఆడిటుకాబడిన బ్యాంకుయొక్క లెక్కల స్టేటుమెంటు, విచారించి ఆమోదించుట.
2. డివిడెండు డిక్లేరు చేయుట.
3. వర్తమాన సంవత్సరమునకు ఆడిటర్లను నియమించి వారి పారితోషికము నిర్ణయించుట (రిటైరగుచున్న ఆడిటర్లు మెసర్సు సి. హెచ్. వి. లక్ష్మయ్య అండ్ కంపెనీ, కే. ధీమేశ్వరరావు అండ్ కంపెనీ, రిజిష్టర్డు అకౌంటెంట్లు తిరిగి నియమింపబడుటకు అర్హులై యున్నారు.)

94 ఆర్టికిల్ ప్రకారము, రోటేషన్ ప్రకారము దినవ తెలిపిన 4 గురు డైరెక్టర్లు రిటైరు కావలసియున్నారు. వారు తిరిగి యెన్నుకొనబడుటకు అర్హులై యున్నారు.

(1) శ్రీ గోటేటి లక్ష్మీనారాయణపంతులు, బి. ఏ. బి. ఎల్.
(2) ,, మాడేటి శేషగిరిరావు.
(3) ,, తురగ్రి నాగపోతరావు.
(4) ,, కంచెర్ల రామబ్రహ్మం.

85 ఆర్టికిల్ ప్రకారము దినవ తెలిపిన డైరెక్టర్లు సదరు పదవినుండి రిటైరు కావలసియున్నారు. వారు తిరిగి యెన్నుకొనబడుటకు అర్హులై యున్నారు.

శ్రీ రేపాక సత్యనారాయణమూర్తి.

ఇతర విషయములు:—డైరెక్టర్ల సిటింగ్ ఫీజు రు 5/-ల నుండి రు 10/-లకు హెచ్చించుటకు ఆమోదించుట. (88 ఆర్టికిల్సులో యేర్పాటు చేసికొన్న ప్రకారము) (బోర్డువారి అనుమతిని)

మచిలీపట్నము
30-4-1944

కే. సుబ్బారావు,
కార్యదర్శి.

TOOLS

"లెస్‌లియే"

పనిముట్ల శ్రేష్ఠతను వెల్లడించు బ్రేండుమార్కు.

శ్రేష్ఠమైనట్టియు, సక్రమముగా తయారు చేయబడినట్టియు పనిముట్టుతో పనిచేయుటకు సంతోషముగానుండును. కార్మికులకు ఈ విషయము బాగుగా తెలియును. అందుచేత నే కార్మికులు "లెస్‌లియే" పనిముట్లే కావలెనని కోరుచుందురు.

లెస్‌లియేలో వివిధరకములపనిముట్లు ఉన్నవి:- వివిధరకముల సుత్తెలు, బరమా, చేతి రంపములు, తడితర రంపములు, గొడ్డళ్లు, పాఱలు, సమ్మెటలు, వివిధరకముల వ్యవసాయపరికరములు గలవు

సక్రమమైన పెంపరుతోకూడిన శ్రేష్ఠమైన ఉక్కుతో తయారుచేయబడినవి.

LESLIE TOOLS
W. LESLIE & CO. (PUNJAB) LTD. LAHORE

డబ్లియు. లెస్లీ అండ్ కో. (పంజాబ్) లిమిటెడ్.
గ్రాండ్ ట్రంకురోడ్, లాహోరు.
క్లయివ్‌స్ట్రీట్, కలకత్తా, పోర్టు, బొంబాయి.

కుటుంబములో అందరికీ అజీర్ణ వ్యాధి

ఏమిటిన్నా అరిగేదికాదు

గార్లుగు కిడ్డెంజిల్లి యిట్లా వ్రాస్తారు:—

"నేను, కుటుంబములో ఇంకా నలుగురు అందరము పైత్యము, నడుమునొప్పి తేదిరా అన్నిరకాలైన అజీర్ణవ్యాధితో బాధపడెవాళ్లము. మాకు ఏమిటిన్నా అరిగేదికాదు. కాని కృష్ణన్ తీసుకుంటం ప్రారంభించిన దిలగాయతు (గత మూడుమాసాలుగా) అన్ని పదార్థాలు తిని బాగా జీర్ణించుకోగల్గుతున్నాము. ఇప్పుడు మాకు ఆ పైత్యంగాని, బాధగాని ఏమిలేగు. అది ఆశ్చర్యమైన మందు. తిలక్రియలు చేసేగుణం లేదు. ఏమన్నా మానవలం గాని, కృష్ణన్ మాత్రం మానలేము. —శ్రీమతి ఎం కె.

కృష్ణన్ సాల్టులు పైత్యరసాన్ని స్వరలో నిరుపద్రవకరంగా చేసి, జీర్ణబాధ తొలగి చిక్రమేణ దానిని మీ శరీరంలోనుంచి తొలగించును. కృష్ణన్ కల్మషాలను క్రోసివేయునట్లు చురుకు కలిగించి మళ్లీ యీ పైత్యరసము మీ శరీరములో కూడుకోకుండా చేస్తుంది. తర్వాత భోజనానంతరం మీకు ఆయాసమే వుండదు. కృష్ణన్ మీ శక్తిని పునర్జీవం గావించి, హాయిగాను నుంచును. మీ శరీరంలో అన్ని ఇంద్రియాలకు మంచి రక్త ప్రవహించును. మీరు మానవునకు సాధ్యమైంత దృఢంగాను, ఆరోగ్యంగాను, ఉల్లాసంగాను వుందురు.

అన్ని స్టోరులలోను, కెమిస్టులద్ద, బాటిలు రూ॥ లభించును. Kruschen.

No. 9

"లివరైట్"
పిల్లల జబ్బులలో బలవర్ధకము

మదరాసు ధరలు

మదరాసు, మే 11:

వేరుశెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సుపోర్టు నిర్గంగులు) కొత్తరకం మెడ్రాసువన్ మరియు అనీమువెం 70-3-0: 71-0-0 వేరుశెనగ మాసి (బాండ్లను కాండి 500 పౌనుగంగి) 1 కి చెక్కుచేరకం 160-0-0 ఎక్సుపెల్లర్ పేల్సుతో పచ్చ 165-0-0 పెంకాయ మాసి 38 పౌనుగన దబ్బా 1 కి 17-0-9 కొప్ర 1 కాయలు (నిలోచు రకం) 1100 కి 130-0-0 150-0-0: రెండో రకం కొబ్బరిగింజ 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పచ్చ బాండ్లను కాండి 500 పౌనుగంగి 11 వ రకం 203-0-0:

చక్కెర: కాస్సూరు 45 12-9. 48-14-3 బంగారు, వెండి: పచరము 1 కి (ఎల్లరధర) 52-8-0 పెట్రోలంగారు తులం 76-4-0 నీమవెండి తులము 100 కి (రెడీ) 140-0-0: నులంవెండి 1 కి 1-7-0.

సేల్సుటాక్సు, ప్రత్యేకం.

ధాన్యపు ధరలు: పంటాబు సెనగలు 215 32-14-3: పంటాబు సెనగపప్పు 215 37-4-3 కందులు 205 పౌ॥ 32-0-9: ఉద్దులు 225 పౌ॥ 32-8-9.

బొంబాయి ధరలు

బొంబాయి, మే 11:

జరిలా ప్రతి నిన్నపాయంత్రం నేటిమధ్యాహ్నం మే	410-4	432-0
జూలై	433-8	444 0
సెప్టెంబరు	446-8	—
వెండి హాజరు	139-13	139 4
"పెటిక్కెంటుబటువాడ	137-5	136-12
బంగారు హాజరు	75-11	75 4
"పెటిక్కెంటుబటువాడ	75-10	75 4
పచరము	52 0	51-12

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, మే 10

న్యూయార్కు ప్రత్తి: మే	21.12/21.12	
జూలై	20.58/20.53	అక్టోబరు 19.95
19.95 డిసెంబరు	19.69/19.69	జనవరి
Unreceived మార్చి	19.45 / 19.45	
మిడ్లింగ్ హాజరు	21.57	
జూలై (గంపదర)	20-71	
(కొప్పదర)	20.58	

జూలై వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల		20.69
నిన్న	"	20.63
నేటి ముగింపు వెల		20.58
నిన్న	"	20.69

ఆంధ్రపట్నాల్లో బియ్యంకొరత

ప్రభుత్వం నిర్ణయించినధరలు సరిగాలేవని రైతులు ధాన్యం విక్రయించుటలేదు

చీరాలలో బియ్యం కరవు

మే 8: బజారు దుకాణములలో బియ్యం మచ్చుకైనా కొరకటం లేదు. నీదలు, కొర్మాకులు, చేనేత పారిశ్రామిక వర్గాలు చాలా ఇబ్బందుల పాలగుచున్నారు. చీరాల డిప్యూటీ తహసీల్దారుగారు గరిష్ఠధరకు 200 బస్తాల ధాన్యం చీరాల, జాండ్రపేట, పేరాల ప్రజలకు విక్రయించవలసిందని స్థానికవిజయా కో-ఆపరేటివ్ స్టోర్సువారి కిప్పించిరి. నేడు 9 బస్తాలు బియ్యం మనిషికి రెండుశేర్లు చొప్పున స్టోర్సువారు విక్రయించుచున్నారు. గోష్ఠధర సంతృప్తికరముగ లేదని రైతులు కొత్తధాన్యం అమ్ముటలేదు. అంచేత మిల్లులకు ధాన్యం దొరుకుటలేదు. చీరాల నుంచి, పందిళ్లపల్లికి పోవు 24 బస్తాల ధాన్యముబస్సు పేరాలమార్కెట్సు సమీపించుసరికి ప్రజలు బస్సును చుట్టముట్టి ఆ ధాన్యమును తమకు విక్రయించమని కోరిరి. గత్యంతరము లేక యజమాని ఆ 24 బస్తాల ధాన్యమును రూపాయికి నాలుగుశేర్లువంతున విక్రయించివేసిరి. పరిస్థితులు మొత్తంమీద చాలా దారుణముగా నున్నవి.

నిడుబ్రోలులో ధాన్యం కొరత

మే 8: ప్రభుత్వం నిర్ణయించిన గోష్ఠధర సంతృప్తికరముగ లేదను కారణముచే ఈ ప్రాంతపు రైతులు ధాన్యమును విక్రయించుటలేదు. స్థానికమిల్లులలో బియ్యం నిండుకున్నవి. సాధారణావసరాలకుకూడా బియ్యం దొరకడం లేదు. పరిస్థితిను లిప్పేయుండిన సామాన్యప్రజ ఇబ్బందుల పాలుగావలసివచ్చును.

గుంటూరుకు బియ్యం

తెనాలి, మే 8:—గుంటూరు పట్టణంలో ప్రస్తుతం బియ్యం కొరత ఏర్పడిందని, స్థానిక మిల్లులలో 2,000 బియ్యం బస్తాలను కొని అధికారులు గుంటూరుకు పంపిరి.

బెజవాడలో విషమపరిస్థితులు

మే 8:—ఇక్కడ బియ్యం దొరకడం లేదు. సహకార సంఘ స్టోర్సు బ్రాంచీలు పదింటిలో నూకూడా బియ్యం దొరకడంలేదు. స్థానిక సబ్‌కలెక్టరుగారు బెజవాడ బియ్యం మిల్లులనుంచి 180 టన్నుల బియ్యం, 958 మణుగుల బియ్యం పిశ్శ్శ్ బంధనలక్రింద కిష్కింధకు చేసి సహకారసంఘములవి కిప్పించిరి. మనిషికి నాలుగుశేర్లు చొప్పున విక్రయం జరుగుతూవుంది. అంతకుమించి ఎవ్వరికీ అమ్ముట లేదు.

గోదావరిజిల్లాలో ధరల నిర్ణయం

ఏలూరు, మే 9:— పశ్చిమ గోదావరి జిల్లాలో లైసెన్సు వర్తకులు బియ్యంధాన్యం ప్రజలకు విక్రయించవలసిన గరిష్ఠధరల నిర్ణయించుచూ జిల్లాకలెక్టరుగారు ఉత్తరువులు జారీచేసిరి. కిచిడీసాంబా క్రిష్ణకోటకలు, బంగారుతీగెలు బియ్యం మణుగు 1 కి రు 8-5-3, అత్రగడ్డలు, అక్కుబట్లు, కొణాయణి, గరికసన్నం, బుడమరకాలు బియ్యం మణుగు 1 కి రు 8-1-3 కంటే ఎక్కువధరకు విక్రయించరాదు.

బందరులో నాసిరకం బియ్యం

మే 8:— గత నెల 6 వ తేదీన జిల్లాకలెక్టరుగారు వివిధరకముల బియ్యమునకు గరిష్ఠధరల నిర్ణయించిరి. అప్పట్నుంచీ మార్కెటులో పాతబియ్యం దొరకడం లేదు. ప్రస్తుతం మార్కెటులో దొరికే బియ్యం బాగుండలేదు. పాతబియ్యం నిలువవున్నా ధరలు సరిగ్గా లేవని వర్తకులు విడదలచేయడంలేదు.

కట్టెల సమస్య

బందరు:— నానాటికి తీసికట్టుగావుంది కట్టెలసమస్య. ఇదివరలో నాలుగురోజుల కొకసారి ఒక మణుగు కట్టెలు ఇచ్చేవారు. యిప్పుడు వారానికి మణుగు చేసినారు అదీ దొరకడంలేదు. డిపోల సంఖ్యమాత్రం పెరిగింది సరుకుధర తోటలవద్ద యిదివరలో టన్ను 15 రూపాయిలు వుండేది. ఇప్పుడు 18-12-0 కు హెచ్చింపబడింది. అయినా డిపోలలో కర్రలు లేవు. ప్రజల ఇబ్బందులూ తొలగనేలేదు.

హిందూపురంలో కొరత

మే 8:—స్థానిక డిపోలలో కట్టెలు దొరకడంలేదు. కొద్దిబోట్లమాత్రం కట్టెలు వున్నాయి. ఆ డిపోలవారు రు. 1-కి 8 మణుగులచొప్పున విక్రయిస్తున్నారు. బయటి ప్రాంతాలనుంచి కట్టెలు రావడం లేదు. అధికారులు ఇంతవరకూ ఎట్టిచర్యా తీసుకోలేదు.

తెనాలివద్ద రైలు ప్రమాదం

ఒక ఎద్దు, మనిషి మరణం

మే 8:—తెనాలి తాలూకా యడ్లపల్లి వాస్తవ్యులు లింగంసేని సుబ్బారావు (25 సంవత్సరాలు) రెండెద్దులబండి తోలుకొని కన్తా తొట్లో నిద్దురపోయెను. ఎద్దులురైలు గేటుకు బండిని పట్టించినవి. ఈ తెల్లవారుజామున మద్రాసునుంచివచ్చు మెయిలు గేటుదగ్గర బండితో ఢీకొనెను. వెంటనే ఒక ఎద్దు మరణించినది బండిమనిషికి ప్రబలమగ గాయములు తగిలినవి. ఆ మెయిల్లోనే అతన్ని తెనాలి ఆసుపత్రికి తీసుకొనివచ్చిరి. కాని దారిలోనే అతను మరణించెను. పోలీసులు శవపంచాయితీ జరిపి, శరమును బంధువుల కిప్పించివేసిరి. బండి రెండవయెద్దుకూడ ప్రమాదస్థితిలో వుంది. (స్వ. వి)

పెనుగొండలో చారుణ మరణం

మే 8: పల్లుగట్టడంలో పనిచేస్తూవుండిన ఒక కూలివాడు విషాదమరణమునకు గురియయ్యెను. పనిచేస్తూవుండగా ఇంటిగోడ కశ్వకూలి అతనిపై బడెను. అతడు వెంటనే మరణించెను.

ఒకే గ్రామం నుంచి 500 మంది సైనికులు

బెజవాడ, మే 9: విశాఖపట్నం జిల్లా మద్దిపాలెంనుండి 500 మంది యుద్ధంలో చేరారు. మొత్తం గ్రామ జనాభాలో ఆరోవంతు నేటియుద్ధంలో పాల్గొంటున్నారు. ప్రతి సైనికుడికి 3000 రూపాయలు గ్రామస్థులకు వస్తూవున్నాయి. (అ. ప్రె.)

చీరాల పొగాకు కంపెనీలో చోరీ

వెయ్యిరూపాయిల ఆస్తిపోయింది

మే 8: పొగాకు కంపెనీకి చెందిన కట్టెపెట్టె బ్రాంచీగారి దుస్తులు సుమారు 1000 రూ గలవి అపహరింపబడినవి. ఆస్తి దొరికింది. ఈ సందర్భంలో 381 ఇక్షసెక్రింద ఒక యువకుని అరెస్టుచేసిరి. పోలీసులు ఇంకను విచారణజరుపుచున్నారు.

జయంతి ఉత్సవం

హిందూపురం, మే 8:— మొన్న త్రిజ్యోతిస్సంశ్లేషవిద్యాపీఠ యాజమాన్యమున కన్యకాపరమేశ్వరి ఆలయమున శ్రీ నృసింహజయంతి ఉత్సవం జరుపబడింది. సాయంత్రం జరిగిన బహిరంగసభలో మా॥ వే. శాస్త్రి, దు. కృష్ణయ్య, పి. హనుమంతాచార్యులుగార్లు స్వామివారి సందేశములగూర్చి ఉపన్యసించిరి.

సమావేశాలు

తెనాలి తాలూకా హైస్కూలు పూర్వ విద్యార్థిసంఘం వార్షికోత్సవం ఈనెల 28 వ తేదీన హైస్కూలు భవనంలో జరుగుతుంది. ఆరోజే 10 గంటలకు హైస్కూలు కమిటీకి ప్రతినిధి ఎన్నిక జరుగుతుంది. సభ్యత్వ రుసుము రు 1-8-0 తనకు పంపవలసిందని కార్యదర్శి కె. ఆర్. శర్మగారు వ్రాయుచున్నారు.

పాలపట్టు వారసింహ సంస్కృతాంధ్ర హిందీ విద్యాలయ చతుర్థ వార్షికోత్సవం మే 15 వ తేదీన పేర్ల శ్రీనివాసచౌదరి గారి అధ్యక్షతను జరుగును. వజ్జవాండి వెంకటరత్నం చౌదరిగారు సభను ప్రారంభిస్తారు.

కలకత్తాలో కూరగాయల ధరలో అమిత పెరుగుదల

కలకత్తా, మే 8:

కలకత్తాలో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి, ప్రజలు చాలా బాధపడిపోతున్నారని నేడు బెంగాలీ శాసనసభ (కౌన్సిల్)లో వ్యవసాయ శాఖామంత్రి సయ్యద్ హుసేన్ ప్రకటించెను. కూరగాయల విత్తనాల కొనుగోలుకై 2,15,210 రూపాయలను, ఇంగ్లీషు కూరగాయల వ్యవసాయానికి మాత్రం 27,000 రూపాయలను ప్రభుత్వం శాంక్షన్ చేసినదని ఆయన తెలియజేసెను.

బ్రహ్మాండమైన సాంఘికచిత్రము విడుదల

12—5—44 శుక్రవారం నుంచి సెలెక్టు టాకీస్ శని, ఆదివారాల్లో 3 ఆటలు 3, 6·15, 9·30 గం॥ ఇతరరోజుల్లో 2 ఆటలు

సితారా, వాసంతి, రామశుకుల్ తారాత్రయము నటించిన.

రంజిట్ వారి

దుఃఖ్ - సుఖ్

(దుఃఖము - సుఖము)

మనోహరమైన పాటలు.

డైరెక్టర్: రాం దర్యాని.

నేడు మనోహరమైన 100-వ రోజు

ఇంతవరకు యీ దివ్యమైన చిత్రాన్ని 1,50,000 కంటె హెచ్చుమంది ప్రజలు తిలకించియున్నారు!!

శుక్ర, శని, ఆదివారాలలో రోజూ 3 ఆటలు సాగర్ టాకీస్ 2·45: 6-15; 9-30 గం॥ ఇతరరోజుల్లో 2 ఆటలు.

నిర్దష్టమైన చిత్రము ప్రజలంతా పేరోళ్ల పొగడిన

ప్రకాశ్ వారి

రామరాజ్య

(లవ - కుశ)

మీ దారపుత్రాదులతో తప్పక వచ్చిచూడుడు.

ఎవర్ గ్రీన్ విడుదల.

గనోక్వెల్

"సెగవ్యాధిని సకాలములో చికిత్స చేసి నివర్తిచేయనియెడల యావజ్జీవము అంతులేని దురవస్థలు పాలు కాగలరు. అతడు వివాహము చేసికొనిన యెడల యే పాపమెరుగని అతని భార్యకు కూడా వ్యాధి సంక్రమించును. పలుపాట్లుపడును. సెగ, స్రావము, మంట, చురుకు, పోటు, వాపు, మూత్రవ్యాధులను, "గనోక్వెల్" అద్భుతముగ నిర్మూలించును. సీసా 1-కి రు. 2-8-0 అన్ని మందులషాపులలోను దొరకును."

ఈశ్వర ఫార్మసీ, మద్రాసు

గనోక్వెల్, సెగ నివారిణి

వార్తోనియా భేదులు

కంట్రోలు ధరలలో రూ. 1-4 లకు 5

మేనేజర్ అపొస్తో ఫార్మసీ, పి. బ్రాంచి ఆఫీస్, బొంబాయి. 3.

హిమాలయన్ టూత్ పౌడర్



టూత్ పేస్టుకలె బ్రష్‌తో వాడవచ్చును. దీనిలో సీమసున్నం పొడి లేదు. దంతవైద్యులు ఆమోదించినది. దంతవ్యాధి, చిగుళ్లనుండి రక్తం కారుట, నోటిదుర్వాసన వగైరాలు పోగొట్టును. ప్యాకెట్లలోను, సీసాలలోను దొరకును.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

యూనివర్సల్ యేజన్సీస్,

4, బందరు వీధి, మద్రాసు.

ఆంధ్రజిల్లా లన్నిటిలోను ఏజంటు కావలెను.

10-వ నేషనల్ ఇండస్ట్రియల్ ఎక్జిబిషన్,

రాజమండ్రి.

పిఠాపురం యువరాజుగారి బంగాళాను ఆనుకొనియున్న ప్రంకరోడునూద 1944 జూన్ 9 మొదలు అఖండగోదావరి పుష్కరములలో పైన తెలిపిన ప్రదర్శనము జరుగును వారివారి వస్తువులు ప్రదర్శించుటకు పారిశ్రామికులకు, శిల్పులకు స్వాగతమైన తరుణము. స్టాల్సును వెంటనే బుకింగు చేసికొనగలరు. వివరములకు:—

ఎన్. నూరుద్దీన్,

మేనేజింగ్ ప్రొప్రయిటరు,

నేషనల్ ఇండస్ట్రియల్ యిక్జిబిషన్, రాజమండ్రి.

వ్యాపారస్థులకు మంచి తరుణము

రసాయనములు	ఎసెన్షియల్ ఆయిల్సు	బొషలాలు
రంగులు	ఎడువులు	వగైరా,
సుగంధ ద్రవ్యములు	గంధకము	వగైరా.

కొనదలచినట్టిగాని, అమ్మదలచినట్టిగాని స్టాకిస్టులు, డీలర్లు మాతో సంప్రదించ గోరెదము.

R. S. KOTHARY & CO., 7, Karbala Mohammad St., Calcutta.
Telegraphic address "Overmatch" Phone - B. B. 5 6 2:

అరవింద్

వస్త్రములు ధరించుటకు నాజూకైనవి అవి భారతీయ వస్త్రములలో ప్రఖ్యాతి చెందినవి

చీరెలు, ధోవతులు, షర్టింగులు, ట్విల్లులు, క్రేప్స్, పాప్లిన్లు, నైన్‌సూక్సు, లాన్స్, మల్లులు, డోరియాలు, వాయిల్సు మొదలైనవి.

కొనేటప్పుడు ఈ మార్కు గమనించండి

అరవింద్ మిల్సు లిమిటెడ్, అహమ్మదాబాదు

అన్ని సోట్ల దొరకును

AV 10



సోమరిచేతులు త్వరలో పనికిమాలిన చేతులవుతవి—మీ చేతులను సోమరి తనంతో పనికిమాలినవి కానివ్వద్దు. ఈ నాడు ఇండియా అతి వేగంతో పారిశ్రామిక దేశంగా అభివృద్ధి అవుతున్నది. ఈ అభివృద్ధివల్ల బుద్ధి సూక్ష్మత, విద్య, టెక్నికల్ శిక్షణ ఉన్నవారి అవసరం ఎక్కువయింది. మీకు బుద్ధి సూక్ష్మత, విద్య ఉన్నవి—ప్రభుత్వంవారు టెక్నికల్ శిక్షణ ఉచితంగా నేర్పుతారు! ఇప్పుడు దేశమంతటా ఉన్న టెక్నికల్ శిక్షణకేంద్రాలు టెక్నీషియన్లను తయారుజేస్తున్నవి. మీరుకూడా ఒక వృత్తిలో శిక్షణ పొంది, మీ భవిష్యత్తును నిర్ణయించుకోనికి అవకాశం చిక్కినది.

శిక్షణ పొందేకాలంలో మీకు కొర్కంగా విద్యార్థివేతనం ఇస్తారు. శిక్షణ అయిన తర్వాత రక్షణ శాఖలలోగాని, ఆర్డినాన్స్ ఫ్యాక్టరీలోగాని, సివిల్ ఫ్యాక్టరీలోగాని, ఒక టెక్నికల్ ఉద్యోగం వస్తుంది.

ఇండియాయొక్క రాబోవు పారిశ్రామికాభివృద్ధిలో మీ స్థానం మీరు ఆక్రమించండి.

వృత్తులు పూర్తి వివరాలను తెలిపే ప్రాస్పెక్టస్ కోసం ఇప్పుడే వ్రాయండి. చెన్నను, మద్రాసు నేషనల్ సర్విస్ లేబర్ ట్రిబ్యూనల్, సుందరమహాల్, కేంద్రల్ పోస్టు, మద్రాసు. (హార్డులోని వారును ఇదే విలాసమునకు వ్రాయవలెను.

ఇండియా ప్రభుత్వం

(రేడియో శాఖ)

టెక్నికల్ ట్రైనింగ్ స్కీం

CPU. 326-TG.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press,
7, Thambu Chetty St, Madras.